



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 13 | ది. 10-4-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 13 | Date : 10-4-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# 2027 మార్చికి 1.12 కోట్ల పాస్ పుస్తకాల పంపిణీ

- ఇక భూ రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరు
- 1.37 లక్షల ఎకరాల ఇనాం భూముల్ని 22ఏ నుంచి తొలగింపు
- ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికే పాస్ పుస్తకం
- రాజధాని నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లని తప్పుడు ప్రచారం
- కన్నతల్లిని కోర్టుకీడ్చిన వ్యక్తికి మహిళల గురించి మాట్లాడే అర్హతుందా..?
- అధికారంలో ఉంటే విధ్వంసం...లేకపోతే బెదిరింపులు
- మినీ గోవాగా సూర్యలంక బీచ్ అభివృద్ధి
- సూరేపల్లి 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు







**వేమూరు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో భూ సమస్యలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం పని చేస్తోందని, 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టదారు పాసుపుస్తకాలను పంపిణీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికి పాస్ పుస్తకాలను పంపాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం సూరేపల్లి గ్రామంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. వేదికపై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. వారి సమక్షంలోనే పొలం వివరాలను అధికారులతో చదివి వినిపించారు అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పభుత్వంలో ప్రజల భూమిపై కన్నేసి కబ్జాలు చేశారు. ప్రశ్నించిన వారిని కట్టడి చేసేందుకు బ్లాక్ మెయిల్ చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రతీ గ్రామంలో, ప్రతి ఇంటిలో భూ వివాదాలకు తెరలేపి భయానక వాతావరణం సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపైనా జగన్ తన ఫోటో వేసుకున్నాడు. సరిహద్దు రాళ్లపైనా బొమ్మలు చెక్కించుకున్నాడు. ఇందుకోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. ప్రజల ఆస్తులకు భద్రత, ప్రజల జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతీ నెల నేను స్వయంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాను. భూమి అనేది ఆస్తి మాత్రమే కాదు. భద్రత, జీవనాధారం. అర్జీల్లో రెవెన్యూ సమస్యలవే ఎక్కువగా ఉంటున్నాయి. అందుకే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని సంకల్పించాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వే 2.0 చేపట్టాం. రాష్ట్రంలో మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో పూర్తి చేశాం. 2027 మార్చి నాటికి రీ సర్వే పూర్తి చేసి ప్రతి ఒక్కరికి రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇస్తాం. ఈ జనవరి నుంచి మార్చి వరకు 21.23 లక్షల కొత్త పాసుపుస్తకాలు ఇచ్చాం. ఈ నెలలో 356 గ్రామాల్లో 1,56,433 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. జూలై నాటికి మరో 9 లక్షల పట్టాదారు పుస్తకాలు ఇస్తాం. 11,099 గ్రామాల్లో కొత్తగా ఇవ్వాల్సిన 80 లక్షలు పాస్ పుస్తకాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పంపిణీ చేస్తాం. 1.10 కోటి మందికి పాస్ పుస్తకాలు ప్రజలకు అందిస్తాం. కరెన్సీకి వాడే టెక్నాలజీనే పాస్ పుస్తకాలకూ వాడుతున్నాం. భవిష్యత్‌లో ఎవరూ రికార్డులు తారుమారు చేయలేరు. రాజీలేకుండా మూడుసార్లు పట్టాదారుకు చెప్పి ఈ కేవైసీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపరింగ్ చేయకుండా వాటిని భద్రపరిచేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం. క్యూఆర్ కోడ్ పెట్టాం. రికార్డుల లాకర్ సిస్టమ్ తెచ్చాం. దీని ద్వారా భూ యజమానులు ఆధార్, ఈ కేవైసీ ఇచ్చి తమ భూముల రికార్డులు లాక్ చేసుకోవచ్చు. రికార్డ్ లాకింగ్ అనేది రక్షణ కవచంగా ఉంటుంది. ప్రజల ఆస్తులకు, భూములకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**లక్షలాది ఎకరాలకు విముక్తి..** "1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం. అలాగే ఇతర సర్వీస్ ఇనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించేందుకు 2019లోనే ఆర్డినెన్స్ తెచ్చాం. 2016కు ముందు ఏదైనా ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని నిర్ణయించాం. ఈ నిర్ణయం దాదాపు 75 లక్షల పేద కుటుంబాలకు వరంగా మారనుంది. 2016 ముందు పట్టా కలిగిన యజమాని... నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, విక్రయించేందుకు, గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుంది. 22-ఏ నిషేధిత భూముల జాబితాను పూర్తిగా సంస్కరిస్తున్నాం. గత ప్రభుత్వంలో 14 లక్షల ఎకరాల పట్టా భూముల్ని 22ఏలో పెడితే గుర్తించాం. 22ఏపై కలెక్టర్ అధికారాలు వికేంద్రీకరిస్తున్నాం. జేసీ, ఆర్డీవోలకు కొన్ని అధికారాలు బదలాయించాలని నిర్ణయించాం.

# రాజకీయ ప్రజాస్వామ్యంతో పాటు ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించాలి

- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్. బి. సుదర్శన్ రెడ్డి
- "ఆర్థిక సంస్కరణలు, భారత రాజ్యాంగం : విభేదాలు, భవిష్యత్ దిశ" అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ప్రారంభం
- అంబేద్కర్ వర్సిటీలో కొనసాగుతున్న సామాజిక సాధికార ఉత్సవాలు




**హైదరాబాద్,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** రాజకీయ ప్రజాస్వామ్యంతో పాటు ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, అర్ధశాస్త్ర విభాగం, చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న"ఆర్థిక సంస్కరణలు, భారత రాజ్యాంగం : విభేదాలు, భవిష్యత్ దిశ"లి అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి మాత్రమే కాకుండా ఆయన ఓ విశిష్ట ఆర్థికవేత్త కూడా అని పేర్కొన్నారు. సామ్యవాద స్ఫూర్తి రాజ్యాంగంలో అంతర్లీనంగా నిక్షిప్తమై ఉందని, ముఖ్యంగా సమానత్వం, న్యాయంపై పీఠిక ఇచ్చిన ప్రాధాన్యతలో ఇది ప్రతిబింబిస్తుందని అభిప్రాయపడ్డారు. రాజకీయ ప్రజాస్వామ్యంతో పాటు ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని కూడా సాధించాల్సిన ప్రాముఖ్యత ఉందన్నారు. 1946 నాటి కరాచీ తీర్మానాన్ని ప్రస్తావిస్తూ, అది భారతదేశంలో సామాజిక-ఆర్థిక హక్కులకు పునాది వేసిందన్నారు. కాలక్రమేణా అనేక రాజ్యాంగ సవరణలు ఆర్థిక పరమైన ఆందోళనలను పరిష్కరించాయని ప్రస్తావించారు. 1951 నాటి జవహర్ లాల్ నెహ్రూ ఆలోచనలను ఉటంకిస్తూ, నేటి సవాళ్లను తొలితరం నాయకులు ముందే ఊహించారని వెల్లడించారు. జమీందారీ వ్యవస్థ రద్దు, వ్యవసాయ పోరాటాలు, సమానత్వం దిశగా కీలకమైన అడుగులని పేర్కొన్నారు. ఫాసిజం కొత్త రూపాల పెరుగుదల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి అధ్యక్షత వహించారు. ప్రొ చక్రపాణి మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత విద్యారంగంలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత రాజ్యాంగాన్ని, అందులోని ఆంతర్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల పెరుగుదల విద్యా రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, అందరికీ ఉన్నత విద్యా అందుబాటులో లేకుండా పోతోందని ఆవేదన వ్యక్త పర్చారు. ప్రభుత్వ సంస్థలకు యూజీసీ నుండి నిధుల కేటాయింపు తగ్గిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి, ప్రజా విద్యను పరిరక్షించడానికి సామూహిక ఆలోచన అవసరమని చెప్పారు. రాజ్యాంగంలో పొందు పర్చినట్లు విద్యా అవకాశాలు అందరికీ సమానంగా అందుబాటులో ఉండేలా చూడాల్సిన భాద్యత ప్రభుత్వంపై, ప్రభుత్వ సంస్థలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ (న్యూఢిల్లీ), సెంటర్ ఫర్ ఎకనామిక్ స్టడీస్ అండ్ ప్లానింగ్ అధ్యాపకులు ప్రొ. ప్రభాత్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా సంక్షేమాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం కీలక రంగాలపై నియంత్రణను కలిగి ఉండాలని, ప్రభుత్వ రంగానికి, జాతీయాకరణకు ప్రాధాన్యతనిచ్చిన 1948 పారిశ్రామిక విధానాన్ని ఆయన గుర్తుచేశారు. ఆర్థిక విధానాలు ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. పెరుగుతున్న అసమానతలను ఎత్తిచూపుతూ, సంపదలో గణనీయమైన వాటా అగ్ర భాగం ఒక శాతం మంది వద్ద మాత్రమే కేంద్రీకృతమై ఉందని, ఇది దేశ అభివృద్ధికి ఉపయోగపడదని పేర్కొన్నారు. భారతదేశాన్ని సంక్షేమ రాజ్యంగా మార్చడానికి సంపద, పన్ను, వారసత్వ పన్ను, ప్రాథమిక ఆర్థిక హక్కుల గుర్తింపు వంటి చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రతిపాదించారు.

**IN THE COURT OF HON'BLE THE XIII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA**

I.A. 886 of 2025
in
A.S. 193 of 2025

Between:
Yadavalli Kameswara Rao --------PETITIONER/APPELLANT
AND
Seelam Arjuna Rao (Decree Holder) and 3 others... -------RESPONDENTS

To,
1) Seelam Arjuna Rao, Son of Venkateswara Rao, resident of Bavajipet, Vijayawada,Vijayawada JCJC.
2) Kappaganthula Kameswara Rao, S/o. Not known, R/o. D.No. 16-5-25, Poornandapet, Vijayawada, Vijayawada JCJC

The above numbered case is posted for notice to First, Second and third Respondents by way of paper publication. The above first and second respondents should appear before the Honourable Court on 21-04-2026 at 10-30 A.M. and file their counters if, any. Else the first and second respondents will be decided exparte, and the matter will be decided expertly.

**ITHAPU SUBRAHMANYESWARA RAO,**
Advocate for petitioner
D.No.23-23-46A, Sivarao Street, Satyanarayanapuram,
Vijayawada- 520 011 Cell: 92915 30307

**IN THE COURT OF HON'BLE THE XIII ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA**

A.S. 193 of 2025

Between:
Yadavalli Kameswara Rao -------APPELLANT
AND
Seelam Arjuna Rao (Decree Holder) and 3 others -------RESPONDENTS

To,
1) Seelam Arjuna Rao, Son of Venkateswara Rao, resident of Bavajipet,Vijayawada, Vijayawada JCJC.
2) Kappaganthula Kameswara Rao, S/o. Not known, R/o. D.No. 16-5-25, Poornandapet, Vijayawada, Vijayawada JCJC

The above numbered case is posted for notice to First, Second and third Respondents by way of paper publication. The above first and second respondents should appear before the Honourable Court on 21-04-2026 at 10-30 A.M. Else the first and second respondent will be decided exparte, and the matter will be decided expertly.

**ITHAPU SUBRAHMANYESWARA RAO,**
Advocate for Appellant
D.No.23-23-46A, Sivarao Street, Satyanarayanapuram,
Vijayawada- 520 011 Cell: 92915 30307

# అభివృద్ధి, ఆధ్యాత్మికతతో అంతర్వేది వర్ధిల్లాలి

- పవిత్ర క్షేత్రంలో తాగునీటి సమస్య ఉండకూడదు
- రాజోలు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- రూ.17.33 కోట్లతో అంతర్వేదిలో నిర్మించిన మంచినీటి పథకం ప్రారంభం
- తీరనున్న 30 వేల మంది తీర ప్రాంత ప్రజల తాగునీటి కష్టాలు
- రూ. 5 కోట్లతో ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ 6 ఎంఎల్ టీ నిర్మాణానికి శంకుస్థాపన



**అమరావతి,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** 'ఏదైనా ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ చేపట్టాల్సింది కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు, అక్కడ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి. మౌలిక వసతులు మెరుగుపరచి వారి జీవితాలకు భరోసా ఇవ్వాలి. భవిష్యత్తుపై నమ్మకం కలిగించాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. అంతర్వేదిలాంటి పవిత్ర ప్రాంతంలో అభివృద్ధి, ఆధ్యాత్మికతతో కలిసి నడవాలని ఆకాంక్షించారు. ఈ పుణ్యభూమి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బలమైన సంకల్పంతో పని చేస్తుందని హామీ ఇచ్చారు. గురువారం రాజోలు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా రూ.17.33 కోట్లతో అంతర్వేదిలో నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఒ.ఎన్.జి.సి. నిధులు రూ. 5 కోట్లతో 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు , స్థానిక శాసనసభ్యులు శ్రీ దేవ వరప్రసాద్ గారు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల గారు, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఈఎన్సీ శ్రీమతి గాయత్రి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో ఈ రోజున మీ అందరి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. జల్ జీవన్ మిషన్ నిధులతో అంతర్వేది దేవస్థానం, అంతర్వేదికర, పల్లెపాలెం, గొంది గ్రామ పంచాయతీల పరిధిలో 13 గ్రామాలకు చెందిన 30 వేల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ.17.33 కోట్లతో నిర్మించిన సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పథకాన్ని మీ అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈ ప్రాజెక్టు 30 వేల మంది తీర ప్రాంత ప్రజల దాహార్తిని తీరుస్తుంది. దీని కోసం 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువును అభివృద్ధి చేసి, దానికి అనుబంధంగా 3 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి సామర్థ్యం కలిగిన రాపిడ్ సాండ్ ఫిల్టర్ ప్లాంటు, వాటర్ ట్యాంక్ నిర్మించాం. ఈ ప్రాజెక్టుని అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుని ఈ వేసవిలోపు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశాం. ఈ పథకం కోసం గన్నవరం కాలువ నుంచి పంపింగ్ ద్వారా నీటిని తీసుకువచ్చి చెరువులో స్టోరేజీ చేయనున్నాం.

**30 ఏళ్ల తాగునీటి కష్టాలకు చెక్ ..** గతంలో 12 కిలోమీటర్ల దూరంలో అంతర్వేదిపాలెం రక్షిత తాగునీటి పథకం నుంచి ఈ ప్రాంతానికి తాగునీరు సరఫరా చేసేందుకు ఇబ్బందులు తలెత్తేవి. సుమారు 50 గ్రామాలు దాటి నీరు రావాల్సి ఉండడంతో ప్రజల అవసరాలకు సరిపడ తాగు నీరు అందేది కాదు. 30 ఏళ్లుగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంలో ప్రజలు తమ తాగునీటి వెతలు చెప్పుకొంటూ వినతిపత్రం ఇచ్చారు. ఈ రోజు ప్రారంభించిన అంతర్వేది సీపీడబ్ల్యూఎస్ పథకం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.

## పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడం అనివార్యం!

### -మంత్రుల బృందం సమావేశంలో నారా లోకేష్ స్పష్టీకరణ

**అమరావతి,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** సోషల్ మీడియాకు 13 సంవత్సరాల లోపు బాలలను దూరంగా ఉంచడంపై విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై ఉండవల్లి నివాసంలో మంత్రుల బృందం... సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు, అధికారులతో సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... సోషల్ మీడియా దుష్ప్రభావానికి లోనుకాకుండా 13 నుంచి 16సంవత్సరాల పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు. పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. మహిళలభద్రతపై స్వయంసహాయ సంఘాల మహిళలకు కూడా అవగాహన కల్పిస్తామని తెలిపారు.



# నాడు ఇత్తడి గ్లాసులో బెల్లం కాఫీ

## నేడు మోడరన్ బెల్లం కాఫీ టీ లు




**విస్సన్నపేట,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** చరిత్ర పునరావృతం 30 సంవత్సరాలకు ఒకసారి అవుతుందని ఎవరో ఒకరు టార్చి బేరర్ గా అడుగు పెడతారనె నానుడికి ప్రత్యక్ష సాక్ష్యం బెల్లం టి ప్రాంతీజీలు అని సర్వత్ర అనుకుంటున్నారు. గతంలో హోటల్స్ లేని సమయంలో బొమ్మ్మ లు ఇళ్ల వద్ద ఇత్తడి గ్లాసులలో పావు లీటరుకు పైగా బెల్లం కాఫీ ఇచ్చేవారని మారుతున్న కాలానికి అనుగుణంగా లోకల్ టీ షాపులు టిఫిన్ సెంటర్లు అందుబాటులోకి వచ్చాయని తర్వాత కాలంలో రాజస్థాన్ టీ సెంటర్లు రావడంతో స్థానికంగా ఉండే టీ సెంటర్లు మూతపడటం జరిగిందని పరిసర ప్రాంత వాసులు తెలియజేస్తున్నారు. ఇంత కాలానికి ఇటీవల టీ ప్రాంచేజీలు రావడం అవి స్పీడ్ అందుకుంటున్న సమయంలోనే బెల్లం టీ మరియు కాఫీ సెంటర్లు పల్లె ప్రాంతాలను సైతం గ్రామ గ్రామాన కమ్ముకోవడం జరిగింది. ప్రస్తుతం బెల్లం అనుసంధానంగా రకరకాల టీ కాఫీలు అందుబాటులోకి రావడంతో వినియోగదారులు ముఖ్యంగా షుగర్ పేషెంట్లు ఆ వైపుకు అడుగులు వేస్తున్నారని అందరూ అనుకుంటున్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కు రూ.18 లక్షల విరాళం అందించిన దీపక్ నెక్స్ జెన్



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** ద్వారకాతిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కు బొమ్ములూరు ( హనుమాన్ జంక్షన్ ) దీపక్ నెక్స్జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు భక్తిశ్రద్ధలతో రూ.18,00,000/- విరాళాన్ని స్వామి వారికి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఆడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, స్వామివారి అనుగ్రహంతో కొనసాగుతున్న నిత్య అన్నదానం కార్యక్రమానికి తమ వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ విరాళం ద్వారా భక్తులకు నిరంతరం అన్నప్రసాదం అందించడంలో తోడ్పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు తమ సంస్థ నుంచి మొత్తం రూ.1,29,08,007/- విరాళం అందించగా, ప్రస్తుత సంవత్సరంతో కలిపి మొత్తం విరాళం రూ.1,47,08,007/- కోట్లు అందించినట్లు తెలిపారు. దేవస్థానం అధికారులు ఈ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేసి, శేషవస్త్రం తో సన్మానించారు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# కార్తికేయ ఏజెన్సీ ప్రారంభించిన టిడిపి పెద్దలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కార్తికేయ ఏజెన్సీని టిడిపి పెద్దలు నెక్కలపు వెంకటేశ్వరరావు( బద్దె), తిరువూరు నియోజకవర్గ నాయకుడు వల్లభనేని గిరిబాబు, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు ప్రారంభించారు. కోకో కోలా కంపెనీ శీతల పానీయాలను మండల ప్రజలకు అందించేందుకు నూతనంగా ప్రారంభించినట్లు నిర్వాహకుడు మాచిన అరవింద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాగంటి నాని(సత్యనారాయణ చౌదరి), తుమ్మలపల్లి అనిల్, కిలారి అప్పారావు, లలిత రామకృష్ణ చంటి,, బెల్లంకొండ రాజా నెక్కలపు అప్పారావు గిరి రెడ్డి పి రాంబాబు కొంగల శ్రీను ముత్తంశెట్టి వంశీ, డి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ వెంకటేశ్వర రావు (బద్దె), తిరువూరు నియోజకవర్గ నాయకులు వల్లభనేని గిరిబాబు, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావులను పట్టు శాలువాలు తో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో సన్మానించారు. తొలి కొనుగోలు ఎన్ వెంకటేశ్వరరావు చేశారు.

# వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**విజయవాడ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** లోటస్ దత్త క్రియ యోగా అండ్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం విజయవాడ లో జరిగింది. అసోసియేషన్ యొక్క ప్రధాన ఆశయం దత్తక్రియ యోగా ఇంటి ఇంటికి చేరాలి, అందరు సంపూర్ణ ఆరోగ్యం పొందాలి. ఈ లక్ష్య సాధన కోసం నూతన కమిటీ అధ్యకరాలు గా సుగసాని కోటేశ్వరమ్మ, కార్యదర్శి గా ఎస్. హాలీమా, కోశాధికారి గా వేములమాడ అనురాధ లు బాధ్యతలు చేపట్టారు. వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ వాకర్ కాకర్లపూడి శ్రీనివాస రాజు నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎంవీ రావు, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ కార్యదర్శి వాకర్ ఆలమూరి అమరనాథ్, మద్దినేని చక్రధర్, అన్నే కుసుమ, నున్న జనార్ధన్, తటవర్తి లోకైక జనని, గోవాడ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం మడిచర్ల గ్రామంలో పర్యటించి ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని చెరువును పరిశీలించి సాగునీటి సంఘాల అధ్యక్షులతో ముఖాముఖి మాట్లాడి గ్రామంలో నీటి లభ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ పాఠశాలలోని 9 వ తరగతి విద్యార్థుల తో మమేకమై పొద్దున్నే ఐదు గంటలకు లేస్తున్నారా లేదా చదువుకుంటున్నారా లేదా అని విచారించారు. అనంతరం కలెక్టర్ వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షలకు రెండు మూడు నెలల ముందు చదవడం వలన ఒత్తిడికి గురవుతూ మార్కులు సరిగా రావని, ఇప్పటినుండే ప్రతిరోజు ఉదయం 5 గంటలకు నిద్ర లేచి పాఠ్యపుస్తకాలు చదువుకోవాలని, రోజు ఒక పేజీ వ్యాసం ఏదో ఒక అంశం పైన వ్రాసే అలవాటు చేసుకోవాలన్నారు. అలా చేస్తే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోగలుగుతారన్నారు. కేవలం మార్కుల కోసం కాకుండా జ్ఞానాన్ని పెంపొందించడం కోసం చదువుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులకు ప్రతిరోజు క్రమం తప్పకుండా తెలుగు, ఆంగ్ల భాషల్లో చదవడం ,రాయడం, అర్థం చేసుకోవడం, గణితంలో అభ్యాసనం దగ్గరుండి చేయించాలని వాలంటీర్లకు సూచిస్తూ ఆ విధంగా చేయడం వలన విద్యార్థులు బాగా నేర్చుకుని వారిలో మంచి మార్పు వస్తుందన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని చెరువును పరిశీలించారు. సాగునీటి సంఘం డిసీ అధ్యక్షులు దేవినేని సత్యనారాయణ, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పుట్టా జగన్మోహన్ రావులతో చెరువు స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. చెరువు చిత్రపటం కలెక్టర్ పరిశీలించారు. తదుపరి ఇంజనీరింగ్ సహాయకులు యమున చేత ఏపీడబ్ల్యూఆర్ఐఎంఎస్ యాప్ డౌన్లోడ్ చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు గతంలో 98 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని, ఆక్రమణకు గురై నేడు 72 ఎకరాలకు తగ్గిపోయిందన్నారు. చెరువు నిండితే చుట్టుపక్కల బెల్లనపల్లి, చెల్లు, మడిచర్ల గ్రామాలకు మంచినీటికి ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదన్నారు. చెరువు కట్ట దెబ్బతినిందని బాగుపరచాలని ఆక్రమణలు తొలగించాలని వారు కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. చెరువు కట్ట బలోపేతం చేయాలి దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ చెరువు కట్టను బలోపేతం చేయాలని, చెరువులో ఆక్రమణలను తొలగించాలని, ఉపాధి హామీ పనులను చేపట్టి చెరువు పూడికను తొలగించాలని జిల్లా కలెక్టర్ . అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డ్వామా పిడి శివప్రసాద్, జలవనరుల శాఖ ఎస్ ఈ గుణకర్, భూగర్భ జల శాఖ డిడి విజయవర్ధన్, ఏడి బిందు శ్రీ,, తాసిల్దారు బండ్రెడ్డి మురళీకృష్ణ, ఎంపీడీవో కంబాల జోగేశ్వరరావు, ఎంఈఓలు విజయ్,రామ్ బాలాసింగ్ , ప్రధానోపాధ్యాయురాలు మైథిలి, వాలంటీర్లు మేఘన,స్వాతి, పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేషము మార్చిన భాష మారినా మనిషి మారలేదు



**విస్సన్నపేట,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** నేటి సమాజంలో స్వయంకృషితో అత్యంత స్థాయికి ఎదిగిన వారు ఎందరందరో ఉన్నారని వారి ఎదుగుదల తో పాటు పేరు ప్రతిష్టలను సాధించిన వారు ఎక్కువ మంది ఉన్నారని తిరువూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్ అన్నారు. తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ప్రముఖ పత్రిక సంపాదకుడు సంస్కారాన్ని మరిచి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ముస్తాబాద్ నందు నిర్వహించండి నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యత్ర నార్యాస్తు పూజ్యశీతే రమంతే తత్ర దేవతః అనే సంస్కృత వాక్యం మనందరికీ తెలిసిందేనని ఎక్కడైతే స్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పడం జరిగిందని గౌరవించడం వారికి సమాజంలో కుటుంబంలో సముచిత స్థానం కల్పించడం మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతుందని స్త్రీలు సంతోషంగా ఉన్న ఇంటిలో సమాజంలో ప్రశాంతత మరియు దేవత అనుగ్రహం ఉంటుందని ఈ పదాల ద్వారా అర్థమవుతుందన్నారు. అలాంటిది మనం మాట్లాడే మాట నోటి నుండి బయటికి రానంతవరకే మనం రాజులమని బయటకు వచ్చిన తర్వాత మనం ఆ మాటకు బానిసలమైనని మనం ఎదుటి వ్యక్తిని అగౌరపరిచే మాటలు అన్నప్పుడు ఇతర కార్యక్రమాలకు వెళ్లిన సమయంలో ఎదుటి వ్యక్తి మనల్ని పలకరించే సమయంలో కానీ మనలను చూసినప్పుడు గానీ మనం మాట్లాడిన సి గ్రేడ్ మాటలే ఎదుటివారికే గుర్తుకు వస్తాయని ఆయన అన్నారు. మనం ఏలెత్తి చూపుతూ ఎదుటి వ్యక్తిని మాట అన్నప్పుడు మన చేతి వేళ్లే మిగిలినవి మన వైపు చూపిస్తాయి అన్న సంగతి ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అందరినీ తొక్కుకుంటూ పోవాలనె ఆలోచన మంచిది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండల జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి సిరసాని ప్రకాష్, తిరువూరు నియోజకవర్గ యూత్ నాయకులు దేశి రెడ్డి శ్రీనివాసరెడ్డి, వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో 'ప్రజా దర్బార్' లో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

- ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను నేరుగా పరిష్కరించడమే లక్ష్యమని ఎమ్మెల్యే వెల్లడి
- ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు చేరేలా కృషి చేయాలని పిలుపు





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను నేరుగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం రాత్రి బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించకుండా, సమయానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు చేరేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం ఏయంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ఎన్.ఎస్.పి లెఫ్ట్ మెయిన్ కెనాల్ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, టీడీపీ నాయకులు పొట్లూరి ప్రసాద్, వేగిరెడ్డి పాపారావు, చింతల వెంకట శివ అప్పారావు, చలసాని శ్రీనివాసరావు, మొవ్వ వెంకటేశ్వరరావు, గండేపూడి నితీష్, కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, చిన్నం శ్రీదేవి, పుట్టా సురేష్, వడ్డీ నాగేశ్వరరావు, చింతల వెంకట అప్పారావు, మొవ్వ వేణుగోపాల్, దన్నే దుర్గారావు, గుండపనేని ఉమావర ప్రసాద్, లంకా అజయ్, దన్నే మల్లిఖార్జునరావు, బేతా శేషుకుమార్, అన్నే చైతన్య, చల్లగుల్ల సందీప్, సూర్యప్రకాష్, మాలావతుల శ్రీనివాసరావు, చెన్నుబోయిన నాగరాజు, కొత్తూరు ఆంజనేయులు, అట్లూరి శ్రీనివాసరావు, కొల్లూరు చంద్రకాంత్, కాటూరు విజయ్ భాస్కర్, కసుకుర్తి రంగామణి, అవిర్నేని భవాని శంకర్, కోడె రేవంత్, చిలకపాటి శ్రీనివాసరావు, ముద్రబోయిన దాసు, రొంటే శ్రీమన్నారాయణ, దోనె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా అగ్ని ప్రతిష్ట హోమములు...



**కోడూరు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** కోడూరు శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ధ్వజస్తంభ పునః ప్రతిష్ట, మహా కుంభాభిషేక కార్యక్రమాలు వైభవంగా సాగుతున్నాయి. గురువారం సుప్రభాత సేవ, తిరువారాధన,గోపూజ, విష్వక్సేన పూజ,పుణ్యాహవచనము, కుంభావాహనము, యాగశాల అర్చన, అగ్నిప్రతిష్ఠ ,అగ్ని సంస్కారహోమములు, మంగళాశాసనములు ,60 మంది దంపతులచే వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి విచ్చేసి ధ్వజస్తంభ ప్రతిష్ట, కుంభాభిషేక విశిష్టతను వివరించారు.

# గర్భిణీ స్త్రీలకు డాక్టర్ చే ఆరోగ్య పరీక్షలు



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ప్రాజెక్టు పరిధిలో గల పెనుగంచిప్రోలు గ్రామంలో సీడీపీవో ఆదేశాల మేరకు పి హెచ్ సి నందు డాక్టర్ నాగరాణి తహసీల్దార్ శాంతి లక్ష్మి ఆధ్వర్యంలో పోషణ పక్వాడా లో భాగంగా గురువారం జంక్ ఫుడ్ మరియు ప్యాకెట్టు తయారీ ఆహార పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, మరియు గర్భిణీ బాలింతలు పిల్లల కోసం స్థానికంగా లభ్యమయ్యే పోషకాహారం గురించి వివరించిన్నారు, గర్భిణీ స్త్రీలకు డాక్టర్ చే ఆరోగ్య పరీక్షలు నిర్వహించటం జరిగింది, ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎమ్స్ ఆశా వర్కర్లు తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.

# పెడన లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకుపేషెంట్ లకు ఫ్రూట్స్,రొట్టెలు పంపిణీ



**పెడన,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** పెడన లయన్స్ క్లబ్ ఆధ్వర్యములో గర్భిణీ స్త్రీలకు రోగులకు పోషకాహార పంపిణీ కార్యక్రమం పెడన లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.... పెడన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతినెల జరుగు గర్భిణీ స్త్రీల హెల్త్ చెకప్ నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు లైన్స్ క్లబ్ సభ్యులు వక్కలగడ్డ వెంకట్రావు రిబ్బ పవన్ గూడూరు ఓంకారేశ్వర శర్మ దాతల సహకారంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు మరియు రొట్టెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెడన లైన్స్ క్లబ్ అధ్యక్షులు బెజవాడ నాగరాజు కోశాధికారి మామిడి వెంకట వర ప్రసాద్ లయన్స్ క్లబ్ సభ్యులు చోడవరపు అప్పారావు వెలువుల రాఘవులు పామర్తి పైడేశ్వరరావు లైన్స్ సేవా సభ్యులు జంపాన శ్రీను గోపిశెట్టి భాను కిరణ్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుస్తకాలను భద్ర పరచుకోవాలి



**కోడూరు (ఏ. కొండూరు రూరల్),ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** పాఠ్య పుస్తకాలను భద్ర పరచు కోవడం అనేది మంచి లక్షణమని, వేసవి సెలవుల్లో పాఠ్య పుస్తకాలతో పాటు, లైబ్రరీ పుస్తకాలను కూడా చదవాలని మండల విద్యా శాఖాధికారి ఈ. ఎల్. సి. కేశవ రావు అన్నారు. గురువారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల ప్రాముఖ్యతపై రూపొందించిన కర పత్రాలను ఆయన కోడూరులో ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం పంపిణీ చేసిన లేదా కొనుకున్న ఇతర పుస్తకాలను రోడ్లపై చింపి పారవేయకుండా జాగ్రత్తగా దాచుకోవాలని లేదా అవసరం అయిన ఇతర విద్యార్థులకు ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి. శరత్ బాబు, యం. రాం ప్రదీప్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అశేష భక్తులను విశేషంగా ఆకట్టుకున్న "రాజబాబు"భక్తి సంగీత గీతాలాపన






**పెద్దాపురం,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా,పెద్దాపురం మండలంలో ప్రవహిస్తున్న పరమ పవిత్రమైన యానాదీ తీరాన కాండ్రకోట గ్రామంలో ప్రతిష్టించ బడిన ఆదిపరాశక్తి శ్రీ నుకాంబికా అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా దేవస్థాన చైర్మన్ లొల్ల అన్నవరం,సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ముమ్మన రాంబాబురెడ్డి ఆధ్వర్యంలో టి.వి మరియు ఆకాశవాణి గాయకులు, వ్యాఖ్యాత అయిన కరక రాజుబాబు చే పోటెత్తిన భక్తజనం సమక్షంలో నిర్వహించబడిన వ్యాఖ్యానం తోపాటు "భక్తి సంగీత గీతాలాపన" కార్యక్రమం జరిగింది. ఆద్యంతం జాతరలో పాల్గొన్న భక్త జనాలను ఆధ్యాత్మిక చింతనతో తన్మయత్వం చెందేలా గాయకులు రాజబాబు గీతాలాపన ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ మరియు కార్యనిర్వ హణాధికారులు ఆలయ మర్యాదలతో గాయకుడు రాజుబాబు దంపతులకు తీర్థప్రసాదాలనందించి, భక్తిగీతాలాపన చేసిన రాజుబాబును దుశ్శాలువను కప్పి అభినందిస్తూ,నగదు బహుమతితో సత్కరించారు. భక్తులు గాయకులు రాజబాబు భక్తి గీతాలాపనను పెద్ద ఎత్తున అభినందనలతో ముంచెత్తారు.

# జన్మదినోత్సవ గణ సన్మాన శుభాకాంక్షలు

- ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు



**విస్సన్నపేట,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** స్థానిక ఎంపీడీవో చిన్న రాట్నాలు జన్మదినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆయనకు పట్టు శాలువాతో సన్మానించి ఆక్సిజన్ ప్లాంట్ ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గోటేటి మాట్లాడుతూ పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి అని కింది స్థాయి నుండి అత్యున్నత గెజిటెడ్ స్థాయికి ఎదిగిన అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి మన మండలానికి సేవలు అందించడం అందరికీ ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ నాయకులు అధికారులు పలు శాఖల ఉద్యోగులు మీడియా సోదరులు ఫోన్ల ద్వారా కొందరు ప్రత్యక్షంగా మరికొందరు వాట్సాప్ ఫేస్బుక్ టెలిగ్రామ్ ఎక్స్ తదితర మాధ్యమాల ద్వారా ఇంకొందరు జన్మదినోత్సవ ఉత్సవ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆవాస విద్యాలయాల తనిఖీలో లోపాలపై ఆగ్రహం

**ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీకి కలెక్టర్ ఆదేశం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాతకొత్తగూడెంలో ఉన్న సమగ్ర శిక్ష పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం, పట్టణ బాలుర ఆవాస విద్యాలయం లను గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏడవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పరీక్షించిన కలెక్టర్, విద్యార్థుల ప్రదర్శన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు సరిగా చదవలేకపోవడానికి గల కారణాలపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన కలెక్టర్, బోధనలో లోపాలు ఎందుకు ఉన్నాయో వివరణ కోరారు. పట్టణ స్థాయి పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల సామర్థ్యం తక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సరుకులు తగినంతగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సరఫరాలో లోపాలు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అనంతరం కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత లోపాన్ని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కాంట్రాక్టు పద్ధతిలోనే విధులు నిర్వహిస్తున్నట్లు గమనించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం పడకుండా బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ పాఠశాలలో వీధి బాలలు, రక్షించబడిన బాలలు, డ్రాప్ అవుట్ బాలలు చదువుతున్నందున వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ అన్నారు . అయితే పర్యవేక్షణలో లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ రాంబాయి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 100 పడకల క్రిటికల్ కేర్ విభాగ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆరోగ్య శాఖ మంత్రి

**పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో పెరిగిన వైద్య సేవలు : ఎమ్మెల్యే గాంధీ**



**కొండాపూర్,ఏప్రిల్ 9 (వార్తాప్రభ):** కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40.50 కోట్ల వ్యయంతో నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగ భవనానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆసుపత్రి,డయాగ్నస్టిక్స్ హబ్‌ను సందర్శించి వైద్య సేవలపై పేషెంట్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో నిర్మించే ఈ విభాగం పేద,మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన అత్యవసర వైద్యం అందించడంలో ఉపయోగపడుతుందన్నారు. పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## మనసు రీసెట్ - లైఫ్ అప్‌గ్రేడ్!!




ఇంటి క్లీనింగ్ అంటే జస్ట్ స్వీపింగ్ కాదు
వైబ్ చేంజ్ చేసే రీసెట్ బటన్ అది
బాడీ ఫ్రెష్ అయితే కాన్ఫిడెన్స్
ఆటో అప్‌డేట్ మిర్రర్ కూడా
స్మైల్ బ్యాక్ ఇస్తుంది
సరౌండింగ్స్ నీట్ అయితే మైండ్‌కి క్లారిటీ కేయాస్ నుంచి కామ్ కి స్మూత్ ట్రాన్సిషన్!!
కానీ... అసలు గేమ్ ఛేంజర్ మనసు క్లీనింగ్- అన్‌సీన్ అప్‌గ్రేడ్
జెలసీ క్యాష్
క్లియర్ చేస్తే హార్ట్ మెమరీ ఫ్రీ అవుతుంది
హేట్ అన్‌ఇన్‌స్టాల్ చేస్తే
లవ్ యాప్ ఆటోమేటిక్ ఇన్‌స్టాల్ అవుతుంది
ఈగో ఎయిర్‌ప్లేన్ మోడ్లో పెట్టేసి
కైండ్‌నెస్ నెట్‌వర్క్ కనెక్ట్ అవ్వాలి
థాట్స్ క్లీన్ అయితే
లైఫ్ మొత్తం హెచ్‌డి క్వాలిటీలో కనిపిస్తుంది!!
ఇంటి క్లీన్ - అవుట్‌సైడ్ గ్లో
ఒంటి క్లీన్ - హెల్త్ ఫ్లో
పరిసరాల క్లీన్ - నేచర్ షో
మనసు క్లీన్ - రియల్ హీరో!!

**గడ్డం సంతోష్ రాజ్**

గోదావరిఖని, 9849555485

# రోగుల ఆయుష్షు రేఖ సర్కార్ దవాఖానా!!

● పైసా ఖర్చు లేదు.. "కార్పొరేట్"కు తీసిపోదు ● పేదవాడికి పెద్ద దిక్కుగా జనరల్ ఆసుపత్రి ● మొదలైన వైద్య సేవల్లో కొత్త శకం ● సర్కారు వైద్యంకు ప్రజల జేజేలు ● క్యూ కడుతున్న 'విశ్వాసం' 1500 దాటిన ఓపీ ● ఆపరేషన్ థియేటర్లలో అద్భుతాలు ● త్వరలో లోకల్ లోనే కార్పొరేట్ లుక్ హాస్పిటల్ ● చిన్న చిన్న లోపాలున్నా.. లాభమే ఎక్కువ





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** ఒకప్పుడు సర్కారు దవాఖానా అంటేనే వెనకడుగు వేసిన రోజులు పోయాయి. ఇప్పుడు గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తీరు మారింది. రోగుల చూపు మారింది. రాబోయే రోజుల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు గట్టి పోటీనిస్తూ, సామాన్యుడికి వరప్రదాయినిగా మారుతోంది ఈ వైద్యాలయం.

**వైద్య సేవల్లో కొత్త శకం** ప్రస్తుతం ఈ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్యను చూస్తేనే ఇక్కడి సేవలపై నమ్మకం అర్థమవుతోంది. రోజువారీ ఓపీ(ఔట్ పేరెంట్స్) సంఖ్య ఏకంగా 1500కు చేరుకోవడం ఒక రికార్డు.

**అందుబాటులో అన్ని రకాల సర్జరీలు** ఇప్పుడు ఆపరేషన్ అంటే హైదరాబాద్‌కో, కరీంనగర్‌కో, వరంగల్ కో పరుగెత్తాల్సిన పనిలేదు. క్లిష్టమైన సర్జరీలను సైతం ఇక్కడి డాక్టర్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

**రోగుల జేజేలు** చికిత్స పొందిన రోగులు వైద్యుల పనితీరుపై 'శభాష్' అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. చిన్న చిన్న లోటుపాట్లు ఉన్నా, అందుతున్న వైద్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జలుబు, దగ్గు నుంచి జటిలమైన వ్యాధుల వరకు డాక్టర్లు అందిస్తున్న 'పర్సనల్ టచ్' రోగుల మనసు గెలుచుకుంటోంది.

**కార్పొరేట్ లుక్.. అద్భుత సౌకర్యాలు** ప్రస్తుతం ఉన్న వసతులే కాకుండా, ప్రధాన బిల్డింగ్ పనులు పూర్తయ్యి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే గోదావరిఖని వైద్య ముఖచిత్రమే మారిపోనుంది. అధునాతన టెక్నాలజీ అత్యాధునిక వైద్య పరికరాలు, ల్యాబ్ సౌకర్యాలు. మెరుగైన వాతావరణం కార్పొరేట్ హాస్పిటల్ తరహాలో క్లీన్ అండ్ గ్రీన్ ఎన్విరాన్మెంట్. స్పెషలిస్ట్ సేవలు అన్ని విభాగాల్లో నిపుణులైన వైద్యులు 24/7 అందుబాటులో ఉండటం. గైనకాలజీ నుంచి ఆర్థోపెడిక్ వరకు.. సర్జన్లు తమ నైపుణ్యంతో 'శభాష్' అనిపించుకుంటున్నారు. "ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే వైద్యం, ఇక్కడ రూపాయి ఖర్చు లేకుండా అందుతుండటం గర్వకారణం. కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లామా లేక మన ఊరి సర్కారు దవాఖానాకా? అనే సందేహం వచ్చేలా వసతులు రూపుదిద్దుకుంటున్నాయి. మెయిన్ బిల్డింగ్ పూర్తయితే ఇక సిటీకి వెళ్లాల్సిన అవసరమే ఉండదు." - స్థానిక రోగుల అభిప్రాయం.

**పేదవాడికి పెద్ద దిక్కుగా జీజీహెచ్** పేదవాడికి పెద్ద దిక్కు సింగరేణి ఇండస్ట్రియల్ బెల్ట్‌లో ఉన్న ఈ ఆసుపత్రి, కార్మికులకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు పెద్ద దిక్కుగా మారింది. సర్కారు దవాఖానాలో 'సకల సౌకర్యాలు' ఉండవనే అపవాదును చెరిపేస్తూ, 'నమ్మకమైన వైద్యం - ఉచిత వైద్యం' అనే నినాదంతో గోదావరిఖని జనరల్ హాస్పిటల్ దూసుకుపోతోంది.

# ఎన్టీపీసీలో క్లీన్ అండ్ గ్రీన్ వైబ్స్!!

● స్వచ్ఛతతో పాటు యోగా జోష్ ● చీపురు పట్టిన ఇంజనీర్లు, అధికారులు ● స్వచ్ఛతా-యోగ డ్రైవ్ సక్సెస్ ● స్వచ్ఛతను అలవాటుగా మార్చుకుందాం ● ఈడీ చందన్ కుమార్ సమంత





**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎన్టీపీసీ రామగుండం ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య పథ్ వద్ద జరిగిన స్వచ్ఛతా అభియాన్ - యోగాభ్యాస్ డ్రైవ్ సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. హెచ్‌ఓడి (ఆపరేషన్) మనోజ్ కుమార్ ఝా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఓపి సి.కె. సమంత, జీఎం మనీష్ అగర్వాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని, కేవలం ఆఫీసుల్లోనే కాకుండా టౌన్‌షిప్ మొత్తాన్ని చెత్తాచెదారం లేని క్లీన్ జోన్‌గా మార్చాలని పిలుపునిచ్చారు. గ్రూప్ 1, 2 ఆపరేషన్ ఇంజనీర్లు అంతా కలిసి పొద్దున్నే చీపుర్లు పట్టి పరిసరాలను శుభ్రం చేస్తూ క్లీన్ ఇండియా స్ఫూర్తిని చాటగా, ఆ వెంటనే జరిగిన లైట్ యోగా సెషన్ యువ ఇంజనీర్లలో సరికొత్త వైబ్స్ తీసుకొచ్చింది. ఈ మోడ్రన్ ఈవెంట్ ద్వారా అటు ఎన్విరాన్మెంటల్ బాధ్యతను, ఇటు ఫిజికల్ ఫిట్‌నెస్‌ను మేళవించి హెల్దీ లివింగ్ - హ్యాపీ వర్కింగ్ అనే కాన్సెప్ట్‌ను ఎన్టీపీసీ ప్రమోట్ చేసింది. కేవలం పని ఒత్తిడిలోనే కాకుండా ఇలాంటి కమ్యూనిటీ సర్వీస్ పనుల్లో కూడా టీమ్ మొత్తం యూనిటీగా పాల్గొనడం చూస్తుంటే, రామగుండం ఎన్టీపీసీ స్వచ్ఛత, వెల్నెస్ విషయంలో ఎంత డెడికేటెడ్‌గా ఉందో అర్థమవుతోంది. పర్యావరణ స్పృహతో పాటు యోగాతో మానసిక ప్రశాంతతను పొందవచ్చని నిరూపించిన ఈ డ్రైవ్, ఉద్యోగుల మధ్య టీమ్ స్పిరిట్‌ను పీక్స్‌కి తీసుకెళ్లింది.

# అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేసిన మేయర్ మూడు గణేష్

**సుజాతనగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత రాజ్యాంగ శిల్పి, మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఆహ్వాన పత్రిక సుజాతనగర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మూడు గణేష్ మాట్లాడుతూ, భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలో సామాజిక సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం స్థాపనలో ఆయన పాత్ర అపారమైనది అన్నారు. అంబేద్కర్ లేకపోతే నేను కార్పొరేషన్ మేయర్‌గా కొనసాగే వాడినని కాదని అన్నారు ఆయన కల్పించిన రాజ్యాంగ హక్కుల వల్లే సామాన్య ప్రజలకు అవకాశాలు లభిస్తున్నాయని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికి మార్గదర్శకుడని, ఆయన ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాయని చెప్పారు. అనంతరం ప్రముఖ అంబేద్కర్ వాది కత్తి బాలకృష్ణ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను గ్రామీణ స్థాయిలో విస్తరించడం తమ బాధ్యత అని తెలిపారు. సమాజంలో ఇంకా ఉన్న అసమానతలను తొలగించడానికి యువత ముందుకు రావాలని సూచించారు. అంబేద్కర్ జయంతిని కేవలం ఉత్సవంగా కాకుండా ఒక ఉద్యమంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సుజాతనగర్ మండల అధ్యక్షుడు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఇంటికి చేర్చడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, యువతలో అవగాహన పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ కుమారుడి ఆరోగ్యం కోసం శివాలయంలో అభిషేకాలు!!

**రుశాంక్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని వేడుకోలు**

**పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘీభావం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ రావు చిన్న కుమారుడు రుశాంక్ రావుకు హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో జరగనున్న సర్జరీ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, పద్మావతి కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ కాలనీలోని శ్రీ మార్కండేయ శివాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించి రుశాంక్ త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కాసా సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ పేరటీ ప్రభాకర్ రెడ్డి, చిదురాల రాజిరెడ్డి, సేనం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని రుశాంక్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థించారు. సర్జరీ సక్సెస్ కావాలని, అతి తక్కువ సమయంలోనే ఆయన కోలుకుని సాధారణ స్థితికి రావాలన్న ఆకాంక్షను అసోసియేషన్ సభ్యులు వ్యక్తం చేశారు. సాగి సంతోష్ రావు కుటుంబానికి అండగా ఉంటూ కాలనీ వాసులందరూ తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు.

# హైదరాబాద్

## అంగన్వాడీ టీచర్‌పై కలెక్టర్ వేటు!!

● క్రమశిక్షణా రాహిత్యమే కారణం
● అధికారి సీడీపీఓపై దురుసు ప్రవర్తన

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇందిరానగర్-5 అంగన్వాడీ టీచర్ నాగ్లమల్యాల స్వర్ణలతను క్రమశిక్షణా రాహిత్యం కారణంగా తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు టీచర్ ఈ నెల 8వ తేదీన సి.డి.పి.ఓతో ఫోన్లో అసభ్యంగా మాట్లాడుతూ, ఉన్నతాధికారిపై అనవసరపు ఆరోపణలు చేస్తూ గౌరవం లేకుండా ప్రవర్తించినట్లు విచారణలో తేలింది. అంగన్వాడీ టీచర్ల నాయకురాలిగా చెప్పుకుంటూ పరిపాలనా పరమైన విషయాల్లో జోక్యం చేసుకోవడం, విధులకు ఆటంకం కలిగించడం తీవ్రమైన క్రమశిక్షణా ఉల్లంఘనగా కలెక్టర్ పరిగణించారు. తదుపరి విచారణ పూర్తయ్యే వరకు ఆమెను విధులకు దూరంగా ఉంచుతూ, సదరు అంగన్వాడీ కేంద్రం బాధ్యతలను వెంటనే సహాయకురాలికి అప్పగించాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి నివేదిక ఆధారంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ ఘటన ద్వారా జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, సంబంధిత సూపర్వైజర్ దీనిపై నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిణామం జిల్లాలోని ఇతర అంగన్వాడీ సిబ్బందిలో క్రమశిక్షణపై ఒక హెచ్చరికగా నిలిచింది.

## పరిశుభ్రత పర్యావరణంలో ప్రజల భాగస్వామ్యం పెంచడమే లక్ష్యం





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 9 (వార్తాప్రభ):** తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా గురువారం మాదాపూర్ హైటెక్ సిటీలోని శిల్పారామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 కిలోల మున్సిపల్ ఘన వ్యర్థాలు, 50 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించారు. పర్యాటక అధికారి ఎస్. ప్రభాకర్,జీఎం ఆర్.వెంకటేశ్వర్లు,డీఈఈ నరేష్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. స్విచ్కో బృందం కూడా సహకారం అందించింది. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## సివిఆర్ న్యూస్ ఛానల్ కు లీగల్ నోటిస్ పంపిన కసిరెడ్డి భాస్కర రెడ్డి వెల్లడి




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 9 (వార్తాప్రభ):** బీజేపీ రాష్ట్ర నాయకుడు, జనంకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర రెడ్డి సివిఆర్ న్యూస్ తెలుగు ఛానల్‌కు లీగల్ నోటీసులు పంపారు. తనపై ఫేక్ న్యూస్ ప్రసారం చేసి పరువుకు నష్టం కలిగించారని ఆరోపిస్తూ ఛానల్ యాజమాన్యం, ఎడిటర్, యాంకర్, రిపోర్టర్‌లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రాంతంలో ఎల్‌ఆర్‌ఎస్ దందా చేస్తున్నారనే తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. వెంటనే వీడియో తొలగించి 7 రోజుల్లో క్షమాపణలు చెప్పాలని, రూ. 25 లక్షల డిఫమేషన్ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాస్తవాలు తెలుసుకుని మాత్రమే వార్తలు ప్రసారం చేయాలని మీడియాకు సూచించారు.

## రెండవ రోజు కు చేరిన ఆర్టీజన్ కార్మికుల సమ్మె

**నారాయణపేట ఏప్రిల్ 09 (వార్తాప్రభ** విద్యుత్ శాఖ ఆర్టీజన్ కార్మికుల సమ్మె రెండో రోజుకు చేరింది. ఆర్టిజన్ కార్మికులు 2017 లో ఆర్టిజన్ కార్మికులుగా ప్రభుత్వం లో విలీనం చేసుకునే సందర్భంలో నూతన జీ.వో. ను గత ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ జీ. లో. ద్వారా నియామకమైన ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా వారికి రావాల్సిన డిమాండ్స్ అందడం లేదని దీని కారణంగా శాశ్వత ఉద్యోగులతో సమానంగా తమకు సైతం రావలసిన జీతభత్యాలు, ఇంక్రిమెంట్లు వచ్చేవరకు ఈ సమ్మె ఆగదని కార్మికులు దీక్షబూనారు. ఆర్టీజన్ కార్మికుల సమ్మె కు తెలంగాణ రాష్ట్ర 11 ఉద్యోగ సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి.

# ఎడిటోరియల్

## యుద్ధంపై ట్రంప్ మరో ప్రకటన.. మళ్లీ తప్పదా?

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఇప్పటికే ఉద్రిక్తతలతో అట్టుడుకుతున్న ఆ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు కుదిరిన ఒప్పందాలు అమలు కాకపోతే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఇరాన్ తన మొండివైఖరిని వీడాలని.. అణ్వాయుధ తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆయన స్పష్టం చేశారు. తన సోషల్ మీడియా వేదికగా చేసిన తాజా ప్రకటన అంతర్జాతీయ రాజకీయాల్లో పెను సంచలనాన్ని సృష్టించింది. ఆ పోస్ట్‌లో ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. "పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలంటే సంపూర్ణ ఒప్పందం కుదరాల్సిందే. అది అమల్లోకి వచ్చే వరకు అమెరికాకు చెందిన అధునాతన యుద్ధనౌకలు, బాంబర్ విమానాలు, భారీ సైనిక బలగాలు ఇరాన్ సరిహద్దుల్లోనే మోహరించి ఉంటాయి. ఒకవేళ ఏ చిన్న ఒప్పంద ఉల్లంఘన జరిగినా గతంలో ప్రపంచం ఎన్నడూ చూడని విధంగా భారీ స్థాయి దాడులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మా సైన్యం ఇప్పటికే సర్వసన్నద్ధంగా ఉంది' అని ప్రకటించారు హార్మూజ్ జలసంధిపై ఉత్కంఠ ప్రపంచ చమురు రవాణాకు వెన్నెముక వంటి హార్మూజ్ జలసంధిని మూసివేస్తామంటూ ఇరాన్ చేసిన ప్రకటనపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఈ జలసంధిని వెంటనే తెరిచి, అంతర్జాతీయ నౌకాయానానికి సురక్షితంగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ ఇరాన్ ప్రపంచ వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తే అమెరికా కఠిన చర్యలు తీసుకుంటుందని తేల్చి చెప్పారు. ఇరాన్ అణ్వాయుధ ఆశయాలకు చరమగీతం పాడాలన్నది అమెరికా ప్రధాన అజెండాగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో భయానక పరిస్థితులు మరోవైపు పశ్చిమాసియాలో ఇటీవల కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కేవలం కాగితాలకే పరిమితమైనట్లు కనిపిస్తోంది. ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య దాడులు కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయి. లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరుపుతున్న భీకర దాడుల్లో వందలాది మంది పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. తన మిత్రపక్షమైన లెబనాన్‌పై దాడులను నిరసిస్తూ ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పైకి క్షిపణులను ప్రయోగించడంతో యుద్ధం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన ప్రాథమిక ఒప్పందంలో లెబనాన్ అంశం లేదని, అందుకే తాము దాడులు ఆపబోమని ఇజ్రాయెల్ వాదిస్తోంది. ఇది పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తోంది. ప్రపంచ మార్కెట్లపై ప్రభావం హార్మూజ్ జలసంధి మూసివేత భయాలు ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ఒకవేళ ఇక్కడ రవాణా నిలిచిపోతే అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నివురుగప్పిన నిప్పులా పశ్చిమాసియా మొత్తానికి పశ్చిమాసియా ఒక అగ్నికుండంలా మారింది. ఒకవైపు ట్రంప్ హెచ్చరికలు, మరోవైపు ఇరాన్ పట్టుదల, ఇజ్రాయెల్ దాడులు.. ఈ మూడు కోణాలు ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. శాంతి ఒప్పందం క్షేత్రస్థాయిలో అమలు కాకపోతే అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అదే గనుక జరిగితే అది మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందేమో అన్న భయం సర్వత్రా నెలకొంది. రానున్న కొద్ది రోజులు పశ్చిమాసియా భవిష్యత్తును మాత్రమే కాకుండా ప్రపంచ గమనాన్ని కూడా నిర్ణయించనున్నాయి.

## పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాం

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి) నగరంలోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాద కరమైన వాతా వరణము కల్పిస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా స్వాతి రోడ్డు కుండల బజార్, హెచ్. బి కాలనీ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పార్క్ నిర్వాహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలంలో స్కూల్ పిల్లలకు సెలవులు ఉంటాయి కాబట్టి వారికి ఆడుకోవటానికి పార్కులను అనుగుణంగా, అందంగా, ఆహ్లాదకరంగా ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నగర ప్రజలు వారి కుటుంబాలతో సాయంత్రం సమయాల్లో సేద తీరేందుకు పార్కులను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నగరంలోని ప్రతి పార్కులో ఎటువంటి మరమ్మతులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ పి మోడల్ స్కూల్ పరీక్షకు సర్వం సిద్ధం

**:ఎం ఈ ఓ పజ్జూరు రమేష్ బాబు**




రెడ్డిగూడెం ఏప్రిల్ 09(వార్తాప్రభ ప్రతినిధి ):మోడల్ స్కూల్ పరీక్ష రాస్తున్న విద్యార్థుల కోసం అన్ని ఏర్పాట్లు చేసామని మండల విద్యాశాఖ అధికారి పజ్జూరి రమేష్ బాబు తెలిపారు. ఆదివారం జరగబోయే పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పరీక్షకు గంట ముందు హాసరవాలని తగు సూచనలు ఇచ్చారు .

# రాజధానిపై జగన్ డ్రామాలు ఆపాలి

● అమరావతే ప్రజా రాజధాని...అందరి రాజధాని ● వైకాపా నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలి ● టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, వీఎంసీ టిడిపి మాజీ ఫ్లోర్ లీడర్ కొట్టేటి హనుమంతరావు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీని 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డికి ఇంకా బుద్ధి రావడం లేదని టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు, వీఎంసీ టిడిపి మాజీ ఫ్లోర్ లీడర్ కొట్టేటి హనుమంతరావు అన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిన జగన్ ఇంకా డ్రామాలు కొనసాగిస్తూనే ఉన్నాడన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత వచ్చిన తర్వాత కూడా మావిగాన్ అంటూ వైసిపి నాయకులకే నోరు తిరగని పిచ్చి మాటలు జగన్ మాట్లాడుతున్నాడని హనుమంతరావు మండిపడ్డారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంటు కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొట్టేటి హనుమంతరావు మాట్లాడుతూ...రాజధాని అమరావతి విషయంలో వైసిపి నాయకులు ఇంకా విషం కక్కుతున్న వైఖరిని తీవ్రంగా ఖండించారు. దేశంలోని 11 రాజకీయ పార్టీలు పార్లమెంటులో అమరావతి రాజధానికి జై కొడితే రాష్ట్రంలోని వైసిపి సైకో పార్టీ మాత్రం వ్యతిరేకించిందన్నారు . గతంలో మూడు ముక్కలాటతో ఐదేళ్ల కాలయాపన చేసిన జగన్ రాష్ట్ర అభివృద్ధికి నాడు విఘాతంగా నిలిచాడని, ఇప్పుడు కూడా అదే సైకో వైఖరితో ఉన్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి తన మాటలతో ప్రజలను మోసగిస్తూ, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అమరావతిపై బురద చల్లడమే ధ్యేయంగా వైసిపి నాయకులు బొత్సా సత్యనారాయణ , ధర్మాన ప్రసాదరావు వంటి వారు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని రాజధాని నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న నాయకులకు, ఆ అవినీతిని నిరూపించే దమ్ము, ధైర్యం ఉన్నాయా ? అని సవాల్ విసిరారు. ఆంధ్రుల రాజధాని అమరావతి మాత్రమేనని , ఆ ప్రాంతం గురించి కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి కానీ వైసిపి నాయకులు 4నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించబోరనిహెచ్చరించారు. వైకాపాను ఒక 'ఫేక్ పార్టీ' అని, అబద్ధాలతోనే కాలం గడుపుతున్న పార్టీ అని హనుమంతరావు ఎద్దేవా చేశారు. కొన్ని రాష్ట్రాలకు రాజధాని లేదని వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధమైన రాజధానులు ఉన్నాయని, చట్టాన్ని కూడా కాదనే పరిస్థితిలో వైకాపా నేతలు ఉండటం దౌర్భాగ్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేశ్‌లు అమరావతిని పార్లమెంటులో కూడా చట్టబద్ధం చేసి, ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించేందుకు కృషి చేస్తుంటే.. రైతుల త్యాగాలను వైకాపా నేతలు హేళన చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు, లోకేశ్‌ల హయాంలో విశాఖపట్నం, రాయలసీమ సహా ఆంధ్రప్రదేశ్ అంతటా పరిశ్రమలు వస్తున్నాయని, ఇది నిరుద్యోగులకు కొత్త ఆశలు కల్పిస్తోందని అన్నారు. వైసిపి జగన్ తన సైకో వైఖరి కొనసాగిస్తే రానున్న కాలంలో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న వైకాపాకు 2029 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని గుర్తుంచుకోవాలని అన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఇర్ఫాన్ మాట్లాడుతూ....రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో వైసిపి నాయకులు ఇప్పటికైనా అసత్య ప్రచారం మానుకుని, ప్రజా రాజధాని అమరావతికి జై కొట్టాలన్నారు. గతంలో శాసన మండలిలో అమరావతికి వ్యతిరేకంగా వైసిపి కుటిల యత్నాలు చేసినప్పుడు ఎదురు నిలిచి నాడు న్యాయబద్ధంగా అమరావతిని కాపాడిన శాసన మండలి ఛైర్మన్ ఎంఎ షరీఫ్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# తెలుగు భాషకు వెలుగు దీపం పరవస్తు చిన్నయ సూరి





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు భాషను కేవలం మాట్లాడే సాధనంగా కాకుండా, ఒక వ్యవస్థగా, నియమాలతో కూడిన శాస్త్రంగా అభివృద్ధి చేయటానికి పరవస్తు చిన్నయ సూరి అనితరసాధ్యమైన కృషి చేసారని, ఆయన ప్రతి రచనలోనూ తార్కికత ఉంటుందని మండలి వేంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడు విక్రమ్ పూల అన్నారు. కె.బి.ఎన్ కళాశాల, కృష్ణా విశ్వవిద్యాలయం, చెన్నపురి తెలుగు అకాడమి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం 'పరవస్తు చిన్నయ సూరి వైదుష్యం' అంశంపై జాతీయ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విక్రమ్ పూల మాట్లాడుతూ వ్యాకరణం లేని భాష చిల్లులు ఉన్న పడవలో ప్రయాణం చేయటమే అవుతుందన్నారు. వ్యాకరణం మీద పట్టు ఉంటే భాష మీద సాధికారత ఏర్పడుతుందన్నారు. చిన్నయ సూరి రాసిన నీతిచంద్రికను మానవ జీవనగమన సూచికగా అభివర్ణించారు. వ్యాకరణ రచన ద్వారా తెలుగు భాషకు వ్యవస్థీకృత రూపం ఇచ్చిన ఘనత చిన్నయ సూరికి దక్కుతుందన్నారు. విశ్రాంత ఐ.ఎ.ఎస్ అధికారి, అర్చక ట్రైనింగ్ అకాడమి సంచాలకులు నందివెలుగు ముక్తేశ్వరరావు మాట్లాడుతూ అనేక ఉద్యోగాల కోసం ప్రయత్నించిన చిన్నయ చివరకు బ్రిటీషు మత బోధకులకు తెలుగు నేర్పించే ఉద్యోగ బాధ్యత తీసుకున్నారని, ఈ ప్రయత్నంలో బాలవ్యాకరణం, నీతిచంద్రిక గ్రంథాలను చిన్నయ రచించారన్నారు. ఎ.పి ప్రెస్ అకాడమి ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ చిన్నయ సూరి ప్రాచీన కవుల కావ్య ప్రయోగాలకు లక్షణ నిర్దేశం చి, లక్ష్య శుద్ధి కలిగిన వ్యాకరణాన్ని రచించాడని, నన్నయ, చిన్నయ లేని తెలుగు భాషాభ్యుదయాన్ని ఊహించలేమన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాషను కేవలం మాట్లాడే సాధనంగా కాకుండా, ఒక వ్యవస్థగా, నియమాలతో కూడిన శాస్త్రంగా అభివృద్ధి చేయటానికి కృషి చేసారన్నారు. చిన్నయ రచనల్లో ప్రతి నియమం వెనుక తార్కికత ఉంటుందని, చిన్నయ సూరి తెలుగు వ్యాకరణానికి ఒక పద్ధతిని, క్రమాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నయసూరి తెలుగు భాషకు చేసిన సేవ అజరామరమనీ, అటువంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం అంటే మన మాతృభాషను మనం గౌరవించుకోవడమే అవుతుందన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ తెలుగు భాషకు అద్భుతమైన సేవలు అందించిన మహనీయులలో పరవస్తు చిన్నయసూరి పేరు చిరస్మరణీయమన్నారు. చిన్నయ సూరిని తెలుగు భాషను సులభంగా, శాస్త్రీయంగా నేర్పడానికి కృషి చేసిన మహోన్నత గురువుగా అభివర్ణించారు. చెన్నై తెలుగు అకాడమి మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ తూమాటి సంజీవరావు సంపాదకత్వంలో వెలువడిన 'చిన్నయ సూరి వైదుష్యం' గ్రంథాన్ని విక్రమ్ పూల ఆవిష్కరించారు. చెన్నై తెలుగు అకాడమి కార్యదర్శి తిరునగరి భాస్కర్, సిద్ధార్థ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ పి.బి.డి.వి.ప్రసాద్, తెలుగు పండితులు ఆర్.హనుమంతరావు, మేరీస్ స్టెల్లా కళాశాల సంస్కృత విభాగాధిపతి డాక్టర్ ధూళిపాళ రామకృష్ణ, తెలుగు పండితులు సిహెచ్.వి.ఆర్.ఎస్. బ్రహ్మయ్య చిన్నయ సూరి రచనల్లోని విభిన్న కోణాలను విశ్లేషిస్తూ ప్రసంగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.నాగరాజు, అధ్యాపకులు పవన్ కుమార్ రెడ్డి, ప్రఖ్య నాగరేఖ తదితరులు పాల్గొన్నారు.

# నవకార్ మహా మంత్రంతో మానసిక ప్రశాంతత

● జైనుల ప్రపంచ నవకార్ మహా మంత్ర దివస్ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
● జైన సంఘీయుల అభ్యున్నతికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపిన ఎంపీ కేశినేని చిన్ని
● తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో నవకార్ మహామంత్ర దివస్ పాల్గొన్న వేలాది మంది జైన సంఘీయులు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నవకార్ మహా మంత్రం పఠించినా, విన్నా మానసిక ప్రశాంతత లభిస్తుందని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో గురువారం జరిగిన ప్రపంచ నవకర్ మంత్ర దివస్ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీ కేశినేని చిన్నికి వేలాదిమంది జైన్ లు, జైన్ సంఘ పెద్దలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ముందుగా భగవాన్ మహావీర్ చిత్రపటానికి నమస్కరించి వేదికపై ఉన్న రాజ్ నమ్రతా శ్రీజీ ఆశీస్సులు తీసుకున్నారు. జైన్ కుటుంబ సభ్యులందరికీ ప్రపంచ నవకర్ మహా మంత్ర దివస్ శుభాకాంక్షలు తెలిపారు. జైన పెద్దలు, సోదర , సోదరీ మణులతో కలసి కొద్దిసేపు నవకార్ మహామంత్ర పఠనం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మహామంత్ర దివస్ వేడుకలలో పాల్గొని కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా ఇచ్చిన సందేశాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సైతం విన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.... ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల్లో, సుమారు 9000 సెంటర్లలో ప్రపంచ నౌకార్ మహాతంత్ర దివస్ కార్యక్రమం ను ఏక కాలంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. విజయవాడలో వేలాది మంది జైన సోదరీ, సోదరులు మహామంత్ర దివస్ లో పాల్గొనడం ఓ పండుగ వాతావరణంను తలపిస్తోందన్నారు. ఢిల్లీ నుంచి కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా సైతం అక్కడ వేడుకలలో పాల్గొని సందేశం ఇవ్వడం, విజయవాడలో తాను ఇక్కడ మహామంత్ర దివస్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నవకార్ మహా మంత్రం అనేది మనసుకి ప్రశాంతతను, స్థిరత్వాన్ని, ప్రతి ఒక్కరిలోనూ సమాన భావాన్ని ప్రసాదించే ఒక పవిత్ర శక్తి అన్నారు. పధానమంత్రి నరేంద్ర మోడీ జైన్ గురువుల ఆచారాలను పాటించడం వల్లే ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదిగారని, మోదీ మనసు ప్రశాంతంగా ఉండడానికి ఈ మంత్రమే కారణమని తెలుస్తోందన్నారు. అరిహంతులు, సిద్ధులు, ఆచార్యులు వంటి మహోన్నత గురువులు చూపిన బాటలో శాంతియుత సమాజంలో అహాన్ని వీడి నడవడమే నవకర్ మహా మంత్ర ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. బయట ఉన్న శత్రువుల కంటే మనలోని అహంకారం, కోపం, లోభితనం వంటి ప్రతికూల ఆలోచనలను జయించడమే నిజమైన విజయమని భగవాన్ మహావీరుడు బోధించారని, ఆ మార్గంను అనుసరించి జైనులు ధన్యత పొందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం తన కోపాన్ని విడనాడి శాంతియుత భావాలతో పరోక్షంగా జైన్ మత సిద్ధాంతాలతో నడుస్తున్నారని, ప్రభుత్వ పరంగానూ జైనుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. విజయవాడ నగరాన్ని గొప్ప వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దడంలో జైన్ సమాజం చేసిన కృషి మరువలేనిదన్నారు. పేద ప్రజల కోసం జైన్ సమాజం నిర్వహిస్తున్న విద్యా, వైద్య మరియు అన్నదాన కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమైనవని, జైన్ సమాజం కోరిన విధంగా స్కూల్ , హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత మంత్రులను కలిసి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఎంపీ శివనాథ్ తెలిపారు. విజయవాడ నగరం అభి వృద్ధి , ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో జైన సమాజం, జైన్ యువత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ విజయవాడ చాప్టర్ ఛైర్మన్ కమలేష్ జైన్ ఫోలోముతా మాట్లాడుతూ....విజయవాడ నగరంలో జైనులకు ఏ సమస్య వచ్చినా, తెలియజేయగానే ఆ సమస్య పరిష్కారంకు ఎంపి కేశినేని చిన్ని కృషి చేస్తున్నారని అందుకు జైన సమాజం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ నవకార్ మహామంత్ర్ దివస్ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ సైతం పాల్గొనడం తమ కెంతో సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ విజయవాడ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ప్రతినిధులు దినేష్ కుమార్ జైన్, మనీష్ కుమార్, రాకేష్ కుమార్ జైన్, మనీష్ కుమార్ జైన్, కుండమ్మాల్ గాంధీ, ప్రవీణ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ మిస్ట్‌తో కాలుష్యం కట్టడి!

**- నగరంలో వాయు నాణ్యత మెరుగుదలకు వీఎంసీ వినూత్న చర్యలు**

**- కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు వినూత్న చర్యగా డ్రోన్ల ద్వారా నీటి తుంపర్లు (మిస్ట్) వెదజల్లే కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం ఉదయం మహాత్మా గాంధీ రోడ్, అంబేద్కర్ స్మృతి వనం వద్ద ఈ కార్యక్రమాన్ని వీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీఎంసీ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మిస్ట్ వాహనాల ద్వారా ప్రతిరోజూ నీటి తుంపర్లు వెదజల్లుతున్నామని, ఇప్పుడు డ్రోన్ల వినియోగంతో ముఖ్య కూడళ్లు, అధిక రద్దీ గల ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా మిస్ట్‌ను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాన్ని కవర్ చేయగలమని, దీంతో వాయు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా ప్రజల ఆరోగ్య రక్షణకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చుండూరి లక్ష్మీకాంతరావుని పరామర్శించిన ఆకుల శ్రీనివాసకుమార్

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 : (వార్తా ప్రభ ప్రతినిధి)**గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గాంధీజీ మహిళా కళాశాల ఛైర్మన్ చుండూరి లక్ష్మీకాంతరావుని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ పరామర్శించారు. చుండూరి నివాసానికి వెళ్ళిన శ్రీనివాసకుమార్,లక్ష్మీకాంతరావు ఆరోగ్యం గురించి ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చుండూరి లక్ష్మీకాంతరావు సేవలను ఈ సందర్భంగా



శ్రీనివాసకుమార్ కొనియాడారు. విజయవాడ నగరంలో సీఎల్ కాంతారావుగా అన్ని వర్గాల వారికి ఎంతో సుపరిచితులైన ఆయన త్వరగా కోలుకోవాలని తనతో పాటు ఎంతోమంది ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. గాంధీజీ మహిళా కళాశాల స్థాపించిన తర్వాత నుంచి వేలాది మందికి అతి తక్కువ ఫీజులతో విద్యాబోధన అందజేస్తున్నారని ప్రశంసించారు. ఎంతోమందికి కాంతారావు అనేక రకాలుగా తన సహాయ సహకారాలను అందజేసి అండదండగా నిలిచారని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## హెచ్.బి కాలనీలో అన్న క్యాంటీన్‌పై కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మిక పరిశీలన






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ జి. లక్ష్మీశ గురువారం ఉదయం విజయవాడలోని హెచ్ బి కాలనీలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌కు వచ్చే ప్రజలతో నేరుగా మాట్లాడి, అందిస్తున్న ఆహారంలో నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ, మరియు మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందిస్తున్న సేవలు మెరుగ్గా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. క్యాంటీన్ వెలుపల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులను వినియోగించడం గమనించిన కలెక్టర్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి హానికరమని, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. పర్యావరణహితమైన ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగిస్తూ మజ్జిగ పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం క్యాంటీన్ పక్కనున్న పార్కులో జరుగుతున్న నిర్వహణ పనులను కూడా పరిశీలించారు. పార్కు నిర్వహణకు ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు, వారు ప్రతిరోజూ ఏ సమయాల్లో హాజరవుతారు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్కు శుభ్రత, నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.

# నాడు నేడు

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంను విస్మరించిన పేర్ని, కొల్లు దశాబ్దాలుగా వేధిస్తున్న నీటి సమస్య.






**మచిలీపట్నం ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2000- 2025 మచిలీపట్నం నియోజవర్గంలో పార్టీలు మారుతున్నాయి. నాయకులు మారుతున్నారు. అయినా కొన్ని ప్రజా సమస్యలలో పెద్దగా ఎటువంటి మార్పులు లేవు. ప్రజలకు మౌలిక సదుపాయాల లో త్రాగునీటి సమస్య ముఖ్యమైనది. ఈ త్రాగునీటి సమస్య బందరు, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత ప్రజలను కొన్ని దశాబ్దాలుగా వేధిస్తోంది. ఈ సమస్యపై నాయకులు శాశ్వత పరిష్కారం చూపించలేకపోతున్నారు . ఇది నాయకుల అలసత్వానికి, జవాబుదారితనానికి నిర్లక్ష్యంగా కనిపిస్తోంది. దశాబ్దాలుగా నగరవాసులు, నియోజవర్గ ప్రజలు మంచినీటి సమస్యతో సతమతమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో కొన్నిచోట్ల ఈ కొరత తీవ్రంగా ఉంది. గత ప్రభుత్వంలోని నాయకులు నగరవాసులకు పూర్తిస్థాయిలో ప్రతి రోజు మంచినీరు అందించలేక పోయారు. నగరంలోని పలు డివిజన్లో మంచినీటికి బదులు ,ఉప్పునీటి బోరింగ్ పంపులను నగరపాలక సంస్థ అధికారులు ఏర్పాటు చేశారు. నగరంలో పలు డివిజన్ లలో నేటికి మంచినీటి సమస్య ను ఎదుర్కొంటూనే ఉన్నారు. వేసవి దృష్ట్యా నగరంలో కొన్నిచోట్ల మంచినీరు సమస్య ఉంది. మరికొన్ని చోట్ల మంచినీరు సరఫరా అవుతున్న నీరు తాగడానికి పనికి రావడం లేదు. ఇలాంటి ఘటనలు నగరంలో అక్కడక్కడ కనిపిస్తూనే ఉన్నాయి. నాయకులు మంచినీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉంది.బ్రిటిష్ వారు స్వాతంత్రానికి పూర్వం సుమారు 1921 ప్రాంతంలో నగరవాసులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీటి సమస్యను తొలగించడానికి అప్పటి జనాభా దృష్ట్యా మంచినీటి చెరువు (పంపుల చెరువు)ను తవ్వించారు. అప్పటినుండి నేటికీ పంపుల చెరువు అలుపెరగకుండా నగర ప్రజలకు నీటిని సరఫరా చేస్తుంది. 90 దశకంలో పంపుల చెరువుకు అనుబంధంగా తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ను 200 ఎకరాలలో ఏర్పాటు చేశారు. ఈ సమ్మర్ స్టోరేజ్ మచిలీపట్నం, పెడన నియోజవర్గం ప్రజలకు మంచినీటినీ సరఫరా చేస్తుంది. దీనివల్ల మచిలీపట్నం నీటి సమస్య కొంత వరకు తీరినప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కరించబడలేదు.ప్రజలకు మంచినీటి సమస్య పూర్తిగా తొలగిపోవాలని ప్రజలు మెరుగ్గా పనిచేసే నాయకులను ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఒక పార్టీ నాయకుడును ఓటమి చెందటంతో మరొక పార్టీ నాయకుడు అధికారంలోకి వస్తున్నారే కానీ ప్రజల మంచినీటి సమస్యకు పూర్తిస్థాయిలో శాశ్వత పరిష్కారం ను చూపడం లేదని నాయకులపై కొంతమంది ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. మంచినీటి సమస్య పై గత ,ప్రస్తుత నాయకుల పనితీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు.

**మాజీ మంత్రి పేర్ని నానీ హయాంలో మంచినీటి సరఫరా!** కొన్ని సంవత్సరాల నుండి నగర ప్రజలను మంచినీటి సమస్య తీవ్రంగా వేధిస్తోంది. నియోజవర్గంలో ప్రతి వేసవికాలంలో ఈ కొరత తీవ్రంగానే ఉంటుంది. గత పాలకులు రోజు విడిచి రోజు మంచినీటిని సరఫరా చేసేవారు. అది కూడా విద్యుత్ సరఫరాను నిలిపివేసి, మంచినీటిని నగర ప్రజలకు అందించారు. గ్రామీణ ప్రాంతంలో వాటర్ ట్యాంకులతో నీటిని సరఫరా చేశారు. దీనిపై నగర, గ్రామీణ ప్రాంత ప్రజలు కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. 2024 ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఓటమి చెందడానికి ఈ మంచినీటి సమస్య కూడా ఒకటి. వైయస్సార్సీపి పార్టీ నాయకులు నగరంలోని మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదు.

**మంత్రి కొల్లు రవీంద్ర హయాంలో మంచినీటి సరఫరా!** మచిలీపట్నంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నగరంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందనుకున్నారు. మంచినీటి సమస్యపై 2014 అప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల నీటి అవసరాల నిమిత్తం నగరంలో పలుచోట్ల నూతన ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించారు . 2017 లో పంపుల చెరువులో వాటర్ క్లీనింగ్ కు 22 కోట్లు ఖర్చు చేసి ప్రత్యేక మిషనరీని ఏర్పాటు చేశారు. ఇటీవల పెరిగిన జనాభా కు తగ్గ మంచినీటి సరఫరా చేయడం లేదని కూటమి ప్రభుత్వంపై అక్కడక్కడ విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నగరంలో తాగునీటి అవసరాలకు తగ్గట్టు ప్రతిరోజు మంచినీరు సరఫరా చేయడం లేదు. దీనికి కారణం మంచినీటి వనరులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకునే సామర్థ్యం లేకపోవడం. గత ప్రభుత్వ నాయకులు అనుసరించిన విధానాన్నే నేటి కూటమి పార్టీ నాయకులు అనుసరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతం లో మాదిరిగానే రోజు మార్చి రోజు మంచినీటి సరఫరా చేస్తుండటంతో ప్రజలు కాస్తంత అసంతృప్తితో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న మచిలీపట్నంలో ప్రతిరోజు మంచినీరు సరఫరా చేయడం లేదు. విద్యుత్ లేకుండా రోజు మార్చి రోజు సరఫరా చేస్తున్నారు. ప్రజలకు ఇంటిలో ఉన్న మోటర్లు అలంకారప్రాయంగానే మారాయి.2014లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ ప్రజలకు మంచినీటి సరఫరాపై శాశ్వత పరిష్కారం చూపకుండానే 2019లో ఓటమి చెందారు. 2024లో ప్రజల ముందుకు తిరిగి కూటమి రూపం లో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి కొన్ని మాసాలు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం నగరంలోని మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించలేదు. ప్రతిరోజు నగరవాసులకు మంచి నీరు సరఫరా చేయటంలో విఫలమవుతున్నారు . మచిలీపట్నం నియోజవర్గం,నగరంలో మంచినీటి సమస్యను పరిష్కరించడంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు విఫలమయ్యాయని , మంచి నీటి సరఫరా చేసే విధానాన్ని బట్టి చెప్పుకోవచ్చు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొన్ని మాసాలే గడిచాయి . ఇంకా దాదాపు మూడు సంవత్సరాల పైనే అధికారంలో ఉంటుంది కాబట్టి నగరంలోని ప్రజలకు ప్రతిరోజు పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా చేసే అవకాశం లేకపోలేదు. కూటమి ప్రభుత్వం కలుషితం లేని మంచినీటిని మినరల్ వాటర్ తరహాలో ప్రజలకు సరఫరా చేస్తుందా లేక యధా రాజా తథా ప్రజా అనే పాలన తో మమ అనిపిస్తుందో? కూటమి ప్రభుత్వ నాయకులు మంచినీటి సమస్య తొలగించి బందరు ప్రజల మన్ననలు పొందుతారో లేదో వేచి చూడాలి.... కాగా నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా చేయకపోవడంతో నగరం, గ్రామీణ ప్రాంత ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్ లపై ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో నియోజవర్గంలో ఐఎస్ఐ గుర్తింపు లేని వందల కొద్ది మినరల్ వాటర్ ప్లాంట్ లు వెలిశాయి. ఇదే అదును చూసుకొని మినరల్ వాటర్ ప్లాంట్ వ్యాపారులు పేద ,మధ్యతరగతి ప్రజలను దగా చేస్తూ దోచుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు పూర్తిస్థాయిలో మంచినీటిని సరఫరా చేస్తే ప్రజల సమస్య తీరుతోంది..

## ఆప్కాస్ కార్మికులకు జీతాలు చెల్లించండి.

**జీతాల చెల్లింపులో కూడా సమయపాలన పాటించాలి.**
**విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శిబుద్దె రాజా వినతి**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్మికులు పది నిమిషాల ఆలస్యమైనా, పనులుండి సెలవు తీసుకున్నా రూల్స్ మాట్లాడే అధికారులు కార్మికులకు సక్రమంగా జీతాలు పడకపోతే నేటి వరకు పట్టించుకోక పోవటం విచారకరమని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ బిల్లులు చెల్లించేందుకు ఒక్కరోజు ఆలస్యమైనా కరెంటు నిలుపుదల చేస్తారని, అలాగే ఉద్యోగాలకు రావాలంటే, ఇంటి అద్దెలు, పిల్లల స్కూలు ఫీజులు, ఇలా చెప్పుకుంటూ పోతే ఏదీ కూడా, ఎవరు కూడా ఆగరని, సక్రమంగా జీతాలు రాకుంటే వీరికి కార్మికులు ఎలా చెల్లించి జీవనం సాగిస్తారని ప్రశ్నించారు. రావలసిన సమయానికి జీతాలు రాక కట్టవలసిన వారికి చెల్లించేందుకు అధిక వడ్డీలకు అప్పులు చేసి అప్పుల పాలవుతున్నారని అన్నారు. తూచా తప్పకుండా పనులు చేయించుకునే వారు సక్రమంగా జీతాలు చెల్లించాలని కూడా తెలిపారు. ఈ సందర్భంగా నగర మున్సిపల్ కమిషనర్ని యూనియన్ నాయకులు కలిసి జీతాలు ఇంకా రాలేదని తెలియజేయగా త్వరగా జీతాలు వచ్చేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

## జైన్ సమాజ్ ఆధ్వర్యంలో బాపనయ్య హైస్కూల్ వద్ద చలివేంద్రం ప్రారంభం




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9: (వార్తా ప్రభ ప్రతినిధి)**జైనుల గురువు శ్రీ మద్విజయ్ జయంత్ సెన్ సూరిశ్వర్జీ మహారాజ్ తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా జైన్ సమాజ్ ఆధ్వర్యంలో వన్ టౌన్ లోని బాపనయ్య హైస్కూల్ వద్ద గురువారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా జైన్ సమాజ్ నాయకులు రాజు సోలంకి మాట్లాడుతూ జయంత్ సెన్ సూరిశ్వర్జీ మహారాజ్ దేశ విదేశాల్లో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్న మహనీయుడని కొనియాడారు. ఈ వేసవి కాలంలో ఆయన పేరిట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎండలు తగ్గేవరకు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జైన్ సమాజ్ నాయకులు కుందన్, సుజిత్ సోలంకి, ప్రవీణ్, నరపత్, జట్ మల్, అశోక్, పింకీ ,రేఖ, కిరణ్ బెన్, లత తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో పాలడుగు కుటుంబ సభ్యుల అన్న సమారాధన

**పాలడుగు వెంకట్, ఎమ్మెల్యే వసంత జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు,పూజలు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి బి కాలనీ వద్ద గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద పాలడుగు దుర్గాప్రసాద్, పాలడుగు జోత్స్న కుటుంబ సభ్యులతో కలిసి అన్న సమారాధన నిర్వహించారు. గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, పాలడుగు దంపతుల కుమారుడు వెంకట్ జన్మదిన సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా అన్నం సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు దగ్గరుండి అన్నం వడ్డించారు. సాయిబాబా ఆశీస్సులతో ఎమ్మెల్యేకు మరియు పాలడుగు వెంకట్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అడపా వెంకయ్య, గుడి ధర్మకర్త పామర్తి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

## తెలుగు రాజకీయ యవనికపై చెరగని ముద్ర 'ప్రజా ప్రస్థానం'

● **వైఎస్ఆర్ పాదయాత్రకు 23 ఏళ్లు** ● **వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వెలంపల్లి శ్రీనివాసరావు** ● **పేదవాడి గుండె చప్పుడు విన్న యాత్రగా అభివర్ణన**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసి,పేదవాడి గడప వద్దకు పాలనను తీసుకెళ్లిన చారిత్రాత్మక 'ప్రజా ప్రస్థానం'పాదయాత్ర ప్రారంభమై 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా,విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ మరియు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఘనంగా నివాళులర్పించారు.నగరంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2003లో చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్ఆర్ సాగించిన 1475 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర కేవలం ఒక నడక కాదు,అది ప్రజా కష్టాలను తుడిచివేసేందుకు జరిగిన ఒక మహా యజ్ఞం"అని కొనియాడారు.పాదయాత్ర నుంచే పుట్టిన అద్భుత పథకాలుఆనాడు మండుటెండలో వైఎస్ఆర్ ప్రజల కష్టాలను కళ్లారా చూసి,వాటి పరిష్కారం కోసమే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టారని వెలంపల్లి గుర్తు చేశారు ఉచిత విద్యుత్ సాగునీరు అందక అల్లాడుతున్న రైతులకు భరోసానిస్తూ మొదటి సంతకం ఉచిత విద్యుత్ పైనే చేశారు.ఆరోగ్యశ్రీ పేదవాడు కార్పొరేట్ వైద్యం పొందేలా చేసి, లక్షలాది మందికి పునర్జన్మ ప్రసాదించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్: పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలనే ఆశయాన్ని నిజం చేశారు.జలయజ్ఞం బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు.ఇందిరమ్మ ఇళ్లు ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కలను సాకారం చేశారు.అదే బాటలో నేటి సుపరిపాలన"నాడు తండ్రి వైఎస్ఆర్ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎలా పనిచేశారో,నేడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలి అదే అడుగుజాడల్లో నడుస్తూ మరింత పారదర్శకంగా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందిచారు.నాడు పాదయాత్రలో పుట్టిన సంక్షేమ బీజం,నేడు నవరత్నాల రూపంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికీ మేలు చేసింది అని వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజి మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వైఎస్ఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జై వైఎస్ఆర్.. జై జగన్ నినాదాలతో నివాళులర్పించారు.

## మూలపాడు లో ఘనంగా ఎమ్మెల్యే వసంత జన్మదిన వేడుకలు

**అభిమాన నాయకుడు జన్మదిన సందర్భంగా గరికపాటి శివ ఆధ్వర్యంలో రక్తం దాన శిబిరం**

**అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని మూలపాడు గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువ నాయకుడు గరికపాటి శివ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను గజ మాల తో సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## మొక్కజొన్న, పుల్లశెనగ రైతులను ఆదుకోవాలని డిమాండ్

**రైతు సమస్యలపై గళమెత్తిన ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి**




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):** గురువారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో రైతు సమస్యలపై గళమెత్తిన ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు. ఇబ్రహీంపట్నం మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, ఇతర పంటల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో సొసైటీల ద్వారా మొక్కజొన్న, శనగలు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసేదని దాని ద్వారా రైతులకు లాభం చేకూరేదని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో పంటను దళారులు దోచుకుంటున్నారని 2400 రావలసిన పంటను కేవలం 1800 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నేరుగా సొసైటీల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## కొండపల్లి తెలుగు యువత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వసంత జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిధులుగా హాజరైన చిట్టిబాబు, జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మున్సిపల్ చైర్మన్ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు హాజరయ్యారు. కేక్ కట్ చేసి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ఆదరణతో మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి సంక్షేమానికి చేస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఒకరికొకరు కేక్ తినిపించి అభిమాన నేత జన్మదిన శుభాకాంక్షలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కరిమికొండ బాలాజీ, తెలుగు యువత మహమ్మద్ మెహబూబ్, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి అప్సర్, మైలవరం మైనార్టీ అధ్యక్షులు హైదర్, ఇబ్రహీంపట్నం సొసైటీ అధ్యక్షులు కోయా నెహ్రూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిగణలోకి తీసుకోవాలి!



జీవితాన సమస్యలకు
ఉంటుంది పరిష్కారము
మితిమీరిన కలతలకు
మనశ్శాంతి బహు దూరము
పనికిమాలిన పనులకు
తిలోదకాలివ్వాలి
మంచి మంచి తలపులకు
స్వాగతమే పలకాలి
వయసులోన పెద్దలకు
గౌరవమే ఇవ్వాలి
ఇలలో తల్లిదండ్రులకు
తొలి స్థానమే ఉండాలి
మహనీయుల మాటలను
గురుదేవుల బోధలను
శ్రద్ధగా ఆలకించాలి
ఆచరణలో పెట్టాలి

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు
, ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## కూకట్‌పల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభం.

**భవన ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి,కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు**




**కూకట్ పల్లి,ఏప్రిల్ 9(వార్తాప్రభ):**విద్యా అనే ఆయుధాన్ని సరిగ్గా ఉపయోగించుకుంటే విద్యార్థులు తమ జీవితాలనే కాకుండా ప్రపంచాన్నే మార్చగలరని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డితో కలిసి ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కళాశాల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.కళాశాల అభివృద్ధి కోసం పీఎం ఉషపథకం కింద నిధులు మంజూరయ్యాయి దీనిలో భాగంగానే భవన నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. అలాగే డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి 2.8 కోట్లు తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నేడు కళాశాలలో 1,679 మంది విద్యార్థులతో అందులో 770 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు .విద్యార్థుల కోసం 11 కొత్త తరగతి గదులు, 5 అత్యాధునిక ల్యాబ్‌లు మరియు మహిళా విద్యార్థినుల కోసం ప్రత్యేక వెయిటింగ్ రూమ్‌ను సిద్ధం అని చెప్పారు.విద్యార్థుల సౌకర్యార్థం 86 ల్యాప్‌టాప్‌లను ఉచితంగా పంపిణీ చేశారు.విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల రాష్ట్రం, దేశం మరియు ప్రపంచ గమనంపై అవగాహన ఏర్పడుతుంది. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రయోగాత్మక విద్యపై దృష్టి పెట్టాలి. ప్రతి విద్యార్థికి స్పష్టమైన కెరియర్ పాత్ ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు.

## కృష్ణా మిల్క్ యూనియన్ 8 నూతన ఉత్పత్తులు మార్కెట్ లోకి విడుదల



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణ లో నూతన విజయ ఉత్పత్తులను ఘనంగా ఆవిష్కరించారు. యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఈ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ఫ్లేవర్డ్ మిల్క్ పి పి బాటిల్స్ - బాదాం, చాక్లెట్, కాఫీ, స్ట్రాబెర్రీ, పిస్తా, రోజ్, సబ్జా లస్సిగోల్డ్ పెరుగు (మీగడ పెరుగు) కప్పులు మార్కెట్ లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ, వినియోగదారుల అభిరుచులు మరియు ఆధునిక జీవనశైలిని దృష్టిలో ఉంచుకొని నూతన ఉత్పత్తులను ఆధునిక ప్యాకేజింగ్‌లో అందిస్తున్నామని తెలిపారు. పి పి బాటిల్స్‌లో విడుదల చేసిన ఫ్లేవర్డ్ మిల్క్ వినియోగదారులకు సౌకర్యవంతంగా, పరిశుభ్రంగా ఉండటంతో పాటు, ఉత్తమ నాణ్యత, రుచి మరియు పోషక విలువలను కలిగి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన, రుచికరమైన పాల ఉత్పత్తులను అందించాలనే లక్ష్యంతో ఈ ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , పాలక వర్గ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, ఫీడ్ కమిటీ సభ్యులు, కేటరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సమితి అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు.

# నిరాయుధీకరణతోనే ప్రపంచ శాంతి



ప్రజాఉద్యమానికి మారుపేరు సీఆర్

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశాలన్నీ నిరాయుధీకరణ చేస్తేనే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని దారి దీపం సంపాదకులు డీవీవీఎస్ వర్మ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు చంద్ర రాజేశ్వరరావు (సీఆర్) 32వ వర్ధంతి సందర్భంగా సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యుద్యోన్మాదం ప్రపంచ శాంతి అంశంపై ఆయన స్మారకోపన్యాసం చేశారు. పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక దాసరి భవన్ గురువారం ఈ కార్యక్రమం జరిగింది. వర్మ మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సోషలిస్టు ఉద్యమం అనేక దేశాలకు వలసవాదుల పాలన నుంచి విముక్తి చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో సోషలిస్టు దేశాలను నాశనం చేయాలని నాటోతో అమెరికా ఒప్పందం చేసుకుందన్నారు. ప్రస్తుతం ఉక్రేయిన్, రష్యాల మధ్య యుద్ధం జరుగుతుందని, ఇవాన్పై అమెరికా, ఇజ్రాయేల్ దేశాలు తాత్కాలికంగా దాడులు నిలుపుదల చేస్తూ ఒప్పందం జరిగిందన్నారు. వెనుకోలా అధ్యక్షుడి అగ్రరాజ్యం కిడ్నాప్ చేసి నిర్భందించిందన్నారు.సామ్రాజ్యవాద దేశాలు ఏదో ఒక పేరుతో వివిధ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఆయా దేశాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని అక్కడ సందవను దోచుకుంటున్నాయని. చెప్పారు. సార్వభౌమాధికారంపై దాడి చేసే కొత్త తరహా యుద్యోన్మారం వచ్చిందన్నారు. ట్రంప్ గ్రీన్ ల్యాండ్ కావాలి, కనడా కావాలంటూ చిన్న చిన్న దేశాల్ని బెదిరిస్తున్నారని, యుద్ధ కాంక్షతో ట్రంప్ నెతన్యాహూలు చేస్తున్న వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచంలో సంఘర్షణ, వైరుధ్యాలు బయటకు వస్తున్నాయని తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ యుద్ధ పరికరాలపై ఆధారపడి ఉన్న కారణంగా ప్రపంచంలో యుద్ధ వాతావరణం లేకపోతే అమెరికా దీవాళ తీస్తుందన్నారు. భారత్ ప్రజల మద్దతు కారణంగా ఇరాన్ మునకు చమురు ఇస్తుంది తప్ప మోదీని చూసి కాదన్నారు. నియంత కావాలనుకుంటేనే సైన్యనీకరణ చేస్తారని స్పష్టం చేశారు. మన దేశంలో త్రివిధ దళాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చారని చెప్పాను. మాతృభూమి భారత్, పితృభూమి ఇజ్రాయేల్ అని చెప్పిన మోదీకి తన నాయకుడు భూమిగా అమెరికా ఉందన్నారు. దేశాలపై ఆధిపత్య కావాలనే కోరిక వల్ల మన దేశంలోనే కూడా వచ్చే ప్రమాదం ఉందని. హెచ్చరించారు. బలమైన నాయకత్వం కావాలని పెట్టుబడిదారులు పోషిస్తున్నారని చెప్పారు. 80 దేశాల్లో అమెరికాకు సైనిక స్థావరాలు ఉన్నాయన్నారు. ఇవాన్ దాడి చేసిన తరువాత ఆయా దేశాలకు సైనిక స్థావరాలు ఎందుకు ఏర్పాటు చేస్తుందో అర్థం అవుతుందన్నారు. 1981లో సోవియట్ యూనియన్ మహాసభలో భారత దేశ బృందానికి నాయకత్వం వహించిన చంద్ర రాజేశ్వరరావు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రపంచ శాంతి గురించి ప్రసంగించారని చెప్పారు. ఆయుధ పోటీ నిలిపివేయాలని, ప్రపంచ శాంతి కోసం అంతర్జాతీయ ఉద్యమం అవసరమని ఆ ప్రసంగంలో పేర్కొనట్ల చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ సంప్రదాయాలను పాటించినందుకు గాను సోవియట్ ప్రభుత్వం సీఆర్కు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' అవార్డు ప్రధానం చేసిందన్నారు. సీజర్ తో తాను పని చేయటంతో పరనాసక్తి పెరిగిందని, రచనా శక్తికి ప్రేరణ లభించిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకుడి జాధ్యతలో తాను పశ్చిమ గోదావరి జిల్లాలో అడవిబంబగా భూపోరాటం చేస్తుంటే జాతీయ కార్యదర్శి హూదా సీటర్ పాల్గొన్నారని ఆ సందర్భంగా ప్రభుత్వంతో జరిగిన చర్చల ఫలితంగా 'వన సంరక్షణ సమితి' ఏర్పాటుకు శ్రీకారం జరిగిందన్నారు. ప్రతి ఉద్యమంలో సీఆర్ కార్యకర్తకు ప్రాధాన్యత ఇచ్చే వారని అనాటి విశేషాలను వివరించారు.సభకు అధ్యక్షత వహించిన సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రరాజేశ్వరరావు చల్లపల్లి రాజా భూస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసి తద్వారా భూపోరాబాను రూపొందించి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారన్నారు. విజయవాడ నగరంలో అసాంఘిక శక్తులు పెట్రేగిపోతున్న తరుణంలో సీజర్ తీసుకున్న నిర్ణయాలు నగరంలో గుండాలను అరికట్టి శాంతి నెలకోనేలా చేశాయని చెప్పారు. పీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ కు అనుకూలంగా వ్యవవారిస్తూ కార్మిక స్వతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. అణగారిన వర్గాలకు అండగా పోరాటం చేయాలని సూచించిన సీఆర్ ఆశయాలకు అనుగుణంగా కమ్యూనిస్టు ఉద్యమానికి పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు.మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు ఎస్. మనోరమ మాట్లాడుతూ 1964లో పార్టీ విడిపోయిన సందర్భంగా చల్లపల్లిలో జరిగిన రాజకీయ తరగతులకు తాను పోలరై అనేక అంశాలను తెలుసుకున్నట్లు చెప్పారు. సి.రాఘవాచారి కొల్లి నాగేశ్వరరావు, కె. నారాయణ, సుబ్బరాజు తదితర నాయకులతో కలిసి ప్రపంచశాంతి కోసం ఇష్పన్లో పని చేసినట్లు వివరించారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంద్నారు. ముందుగా చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తొలుత ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు సి. చంద్రనాయక్, ఆర్. పిచ్చయ్య, ఎస్కే నజీర్ బృందం సీఆర్ జీవిత విశేషాలను వివరిస్తూ అభ్యుదయ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెన్మత్స దుర్గాభవాని, రాష్ట్ర సమితి సభ్యులు వై.చెంచయ్య, కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు స్వాగతం పలికారు. మరో సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు వందన సమరపణ చేశారు.

**సీఆర్ విగ్రహం వద్ద** సీపీఐ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ వద్ద సీఆర్ విగ్రహానికి పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు . ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి సీఆర్ చేసిన కృషిని ఆయన వివరించార. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, సంగుల పేరయ్య, విజయ ట్యాక్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు జల్లి చిన్నారావు , నూకరాజు, పితా రాజు, రమణ, డివిజన్ పార్టీ కార్యదర్శులు టి.పూర్ణయ్య మోరా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ముప్పును తప్పించే హెచ్‌పీవీ

● విజయవంతంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం● ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీలో కార్యక్రమాన్ని పరిశీలించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ





**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఒక్క టీకా పెద్ద ముప్పును తప్పిస్తుందని.. హెచ్‌పీవీ టీకా కార్యక్రమం విజయవంతంగా ముందుకెళ్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ అన్నారు.గురువారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులతో కలిసి ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీని సందర్శించారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం అమలు తీరుతెన్నులను పరిశీలించారు.సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) దేశంలో ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా ఉందని.. సమయానికి టీకా వేయడం ద్వారా ఇది పూర్తిగా నివారించగల వ్యాధి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిర్దిష్ట మార్గదర్శకాల ఆధారంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా జరుగుతోందని వివరించారు. దేశంలోని బాలికలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును బహుమతిగా అందించేందుకు ఈ బృహత్తర కార్యక్రమం అమలవుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ రోణంకి గోపాలకృష్ణ, అడిషనల్ డైరెక్టర్ డా. సుబ్రమణ్యేశ్వరి, జేడీ డా. రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఇబ్రహీంపట్నం వైద్యాధికారిణి డాక్టర్ సయ్యద్ ఫర్జిన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె కొనసాగింపు

రెండో రోజు కూడా 100% హాజరుతో ఉద్యమం ఉధృతం



**కూకట్‌పల్లి, ఏప్రిల్9(వార్తాప్రభ):**విద్యుత్ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకొని ఉధృతంగా కొనసాగుతోంది.రాష్ట్రంలోని అన్ని డివిజన్లలో కార్మికులు భారీ సంఖ్యలో సమ్మెలో పాల్గొంటూ తమ డిమాండ్ల సాధన కోసం పోరాటంకొనసాగిస్తున్నారు.కార్మికుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ప్రస్తుత విద్యుత్ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్ర సమయంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అయితే ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హామీలు అమలు కాలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు పలు మార్లు ప్రభుత్వానికి, యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సంస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను విస్మరించడం అన్యాయమని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాల్లో 100 శాతం మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

**ప్రధాన డిమాండ్లు:**ఆర్టిసన్లకు వారి విద్యార్హతల ప్రకారం ఉద్యోగాలు కల్పించాలి,ఆర్టిసన్లకు ఏపీ ఎస్ఈబి రూల్స్ అమలు చేయాలి,మీటర్ రీడర్ కార్మికులకు జి ఒ నెం. 11 వెంటనే అమలు చేయాలిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏబీఎన్ రాధాకృష్ణపై ఫిర్యాదు - వైసీపీ శ్రేణుల నిరసన.




**మచిలీపట్నం ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌లో ఏబీఎన్ రాధాకృష్ణ పై వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ పేర్ని కిట్టు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐకు వినతిపత్రం ఇచ్చారు.వైసీపీకి చెందిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ,వైసీపీ నాయకుల కుటుంబ సభ్యులను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర వ్యాఖ్యలు చేయడం దిగజారుడు చర్య అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశంపై స్పందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కూడా ఈ ఘటనను ఖండించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి.మహిళల రక్షణ అంటే కేవలం పథకాలు అమలు చేయడం మాత్రమే కాదని, మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సచివాలయ పనితీరు మారేనా??

అవినీతి ఆరోపణలపై జిల్లా కలెక్టర్ సీరియస్..




**మచిలీపట్నం ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2019లో వైఎస్ఆర్ సీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అన్ని విధాల మెరుగైన పరిపాలన అందించాలన్న అభిప్రాయంతో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రజలకు దాదాపు 100కు పైగా పౌర సేవలను అందించాలని తద్వారా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని అభిప్రాయంతో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారు. 2024 లో కొత్తగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వాలంటరీ వ్యవస్థను రద్దుచేసి ప్రజలకు ఇంటి వద్దకే పౌర సేవలందించడానికి సచివాలయ సిబ్బందితో పెన్షన్ పంపిణీ విధుల కార్యక్రమం లాంటివి నిర్వర్తిస్తున్నారు. అయితే నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ సిబ్బందికి పెద్దగా విధులు లేకపోవడం వల్ల పదిమంది ఉద్యోగులకు సగం మంది మాత్రమే హాజరవుతున్నారని అని విమర్శలు ఉన్నాయి. సచివాలయం కు సర్టిఫికెట్లు, ఇతర పౌర సేవల అవసరాల నిమిత్తం వచ్చిన వారికి సరైన వివరాలు అందించడం లేదని సచివాలయ సిబ్బందిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఆన్లైన్ పౌర సేవలను ప్రభుత్వం సచివాలయాలకు అప్పగించడంతో ప్రజలు ఎక్కువగా సచివాలయం పై ఆధారపడ్డారు. దీనిని అదునుగా చూసుకొని కొంతమంది సచివాలయ సిబ్బంది విధులు సరిగ్గా నిర్వర్తించడం లేదని కొంతమంది ప్రజలు వాపోతున్నారు. మరి కొంతమంది సచివాలయ సిబ్బంది విధుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని , ప్రజలకు పూర్తిస్థాయిలో పౌర సేవలు అందడం లేదంటున్నారు. కొన్ని సచివాలయాలలో కొంతమంది విధులను నిర్వహించాల్సిన సమయంలోనే తమ ప్రైవేటు పనులను చేసుకుంటున్నారు. మరి కొంతమందికి క్యాస్ట్, ఇన్ కమ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కావాలంటే సచివాలయ సిబ్బందికి ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తోందని అనేకమంది ఆరోపిస్తున్నారు . ఇలాంటి సచివాలయ సిబ్బంది పనితీరుపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల ప్రభుత్వ పౌర సేవలు పొందినా ప్రజల వద్ద నుండి అభిప్రాయాలను సేకరించేందుకు ఐవీఆర్ఎస్ వ్యవస్థతో పలు అంశాలపై ప్రజల వద్ద నుండి అభిప్రాయాలను, ఫిర్యాదులను సేకరించారు. ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా కలెక్టర్లకు పంపించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సమయానికి పౌర సేవలు అందించకపోవడం, సచివాలయంలో అనధికారికంగా వసూళ్లకు పాల్పడుతున్న ఉద్యోగులపై కొరడా ఝులిపించారు. అవినీతికి తావు లేకుండా సచివాలయ సిబ్బంది విధులను నిర్వర్తించాలని అధికారులు సూచించినప్పటికీ నగరంలోని పలు సచివాలయ సిబ్బంది అనధికారికంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్తు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజలు నగరంలోని వలంద పాలెం సచివాలయం(03) భాస్కరపురం (12), చింతకుంట పాలెం (32), రాజుపేట (37), నిజాంపేట (45) అలానే బందరు మండలంలోని మేక వారి పాలెం, పల్లె తుమ్మలపాలెం, పెదపట్నం, పోలాటితిప్ప, సచివాలయాలపై ఫిర్యాదు చేశారు.అదేవిధంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖలోని అంగన్వాడి కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీలకు పాలు, గుడ్లు, నాణ్యమైన పోషకాహార కిట్లు పై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. వీటిలో నగరంలో ఉన్న శ్రీనివాస్ తోట, సర్కిల్ పేట, రాజుపేట, మల్కా పట్నం, మండలంలోని పెద్ద కర్రగ్రహారం కు చెందిన కొంతమంది అంగన్వాడి సిబ్బందిపై ప్రజలు పూర్తిస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంగన్వాడి కేంద్రాలపై సచివాలయ మహిళా సంక్షేమ అధికారి(గతంలో మహిళా పోలీస్) పర్యవేక్షణ కరువైందని తెలుస్తోంది. ఐవిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుల అందిన ప్రతి సచివాలయంలో ఉద్యోగులందరినీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సచివాలయ సిబ్బంది పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రజల వద్దకు పౌర సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన సచివాలయ వ్యవస్థలో నిర్లక్ష్యానికి, అవినీతికి తావులేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సచివాలయాలలో నిర్లక్ష్యంగా పనిచేసిన, అవినీతికి పాల్పడుతున్న సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తున్నది. షోకాజ్ నోటీసులకు సరైన వివరణ ఇవ్వని సచివాలయ సిబ్బందిపై సస్పెన్షన్ కు ఉన్నట్లు తెలుస్తోంది. సచివాలయ సిబ్బంది పై కలెక్టర్ తీసుకోనున్న ఈ చర్యలు పౌర సేవలు మెరుగు పడటానికి దోహదం చేస్తాయని ప్రజలు భావిస్తూ, సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కూటమి పార్టీ పెద్దలు సచివాలయ వ్యవస్థలకు అనాధికారికంగా ఇన్చార్జిలను నియమించారు. సచివాలయ సిబ్బంది ఇన్చార్జుల చేతిలో కీలుబొమ్మలుగా మారడం వల్లనే పలు సచివాలయాల సిబ్బందిపై ఫిర్యాదులు వచ్చాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

# మాజీమంత్రి ముద్దసాని విగ్రహావిష్కరణ!!

మహోన్నత నాయకుడు దామోదర్ రెడ్డి

ఘనంగా నివాళులర్పించిన కన్నూరి



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా సదాశివపల్లిలో ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ మేరకు మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.... అన్ని వర్గాల ప్రజలకు సేవలను అందిస్తూ, రాజకీయంగా ఎంతో మంది కార్యకర్తలకు ఉన్నత అవకాశాలు కల్పించిన గొప్ప మహోన్నత నాయకుడు ముద్దసాని అని కొనియాడారు. ఆయన మరణించి 14 ఏళ్లు గడిచినా జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా 'టైగర్'గా, డైనమిక్ లీడర్‌గా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని గుర్తుచేసుకున్నారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావుకు, సహకరించిన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముద్దసాని ఆశయాలకు అనుగుణంగా, ఆయన అభిమానులుగా నిజాయితీతో కూడిన ప్రజాసేవలో తాము మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

# ద్విచక్ర వాహనదారులకు "హెల్మెట్టే" సురక్షితం

-అవగాహన కలిపిస్తున్న ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప





**కూకట్ పల్లి,ఏప్రిల్ 9(వార్తాప్రభ):**సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన లభించిందని.ఈ సందర్భంగా సిఐ తిమ్మప్ప స్వయంగా రోడ్డుపైకి దిగి హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి, వారి ప్రాణ రక్షణలో హెల్మెట్ ఎంత కీలకమో వివరించారు. హెల్మెట్ ధరించినప్పటికీ స్ట్రాప్ సరిగా పెట్టుకోని వారికి కూడా సరైన జాగ్రత్తలు సూచించారు.పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేస్తూ, నిబంధనలు పాటిస్తున్న వాహన దారులను అభినందించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలిపారు. అదేవిధంగా పాదాచారుల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తూ, సిగ్నల్ వద్ద ఎరుపు దీపం వెలిగినప్పుడు వాహన దారులు తప్పనిసరిగా ఆగి, పాదాచారులు రహదారి దాటే వరకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సిఐ తిమ్మప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ట్రాఫిక్ సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు.

# ఆంజనేయ స్వామి దేవస్థాన హుండీల లెక్కింపు.




**మచిలీపట్నం ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలోని వ రా న ం పే ట లో వేంచేసిన శ్రీ సువర్చ లా సమేత ఆంజ నేయ స్వామి వారి దేవస్థానం హుండీ గురువారం హుండీ లను లెక్కించగా 70 రోజులకు గాను 1,40,269/–రూపాయల ఆదాయం లభించిందని ఆలయ ఈ.ఓ. తెలిపారు. మచిలీపట్నం డివిజన్ అధికారి వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆలపాటి రమేష్ పాలకవర్గ సభ్యులు విశ్వనాధ పల్లి నాగరాజు, నందిపాముల శ్రీనివాస్, ఉమాదేవి భక్తులు ఆలయ అర్చక స్వామి పాల్గొన్నారని దేవస్థాన ఈ. ఓ. తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రేగ జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, కొత్తగూడెం కార్పొరేషన్ సుజాతనగర్ ప్రధాన సెంటర్లో టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి గుడిలో చేపట్టారు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ సీనియర్ నాయకులు చెల్లచెల్డి రవి మండేపూర్ణచంద్రరావు అమన్ రాజేష్ గూని నరసింహారావు బూరుగు భార్గవ్ మండే నరసింహారావు చెల్లి నాని తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వసంత పట్ల అభిమానాన్ని చాటుకున్న గరిమెళ్ళ

● ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు,మిఠాయిలు పంపిణీ చేసిన గోపాలరావు



**జి.కొండూరు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన గరిమెళ్ళ గోపాలరావు తన అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు పుట్టినరోజు సందర్భంగా జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోగులకు పండ్లు, మిఠాయి లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గరిమెళ్ళ గోపాలరావు మాట్లాడుతూ మైలవరం నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే వసంత మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.మైలవరం నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా.ఎం.ఆంజనేయులు, దనేకుల పుల్లారావు, మానుకొండ ప్రసాదు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజలు కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు

-లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** కంటి చూపు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు,సొసైటీ మాజీ అధ్యక్షులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి సచివాలయంలో గురువారం శంకర్ నేత్ర చికిత్సాలయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సురేంద్ర మోహన్ బెనర్జీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు కంటి వ్యాధుల వల్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శంకర్ నేత్ర డాక్టర్లను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని ఉమా ప్రసాద్,లంక అజయ్, అనంతపురెడ్డి శ్రీనివాస్ ,డాక్టర్ జ్వన్ పాటిల్ దేదిజస్,తేజశ్రీ, పవన్,అనిల్,నందిని, జ్యోతిక తదితరులు పాల్గొని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అవసరమైన వారికి తేలప్రోలు లోని తమ శంకర్ గ్రూప్ ఆఫ్ రీచర్చ్ సెంటర్ లో అధునాతన వైద్యం అందిస్తామని చెప్పారు.

# జాప్యం లేకుండా వంట గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి - జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** జిల్లాలో వినియోగదారులకు జాప్యం లేకుండా వంటగ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎల్పీజి డీలర్లను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి వివిధ ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితులు, వినియోగదారు లకు అందుతున్న సేవలు, సరఫరాలో సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ బుకింగ్ చేసిన వినియోగదారులకు నిర్దిష్ట కాలవ్యవధిలో సిలిండర్లు డెలివరీ చేయాలని ఆదేశించారు. ఎల్పీజీ గ్యాస్ బుకింగ్లో ఓటిపి రాని డెలివరీలను నిలిపివేయాలని జేసీ సూచించారు. ముఖ్యంగా అయా గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు ఇప్పటికే పంపిణీ చేయాల్సిన గ్యాస్ సిలిండర్లను తక్షణమే సరఫరా చేయాలని ఆదేశించారు. సిలిండర్ల లోడు అన్ని ఏజెన్సీలకు సమానంగా పంపిణీ చేయాలని ప్రాధాన్యత క్రమంలో డెలివరీలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వలస కూలీలకు మాత్రమే ఐదు కేజీల ఎల్పీజీ సిలిండర్లు పంపిణీ చేయాలని, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర ప్రాధాన్యత సంస్థలకు సకాలంలో గ్యాస్ సిలిండర్లు డెలివరీ అయ్యేలా చూడాలని జేసీ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, ఏఎస్వో టి లక్ష్మి ప్రసన్న దేవి, సీఎస్డీటీలు, ఆయా ఎల్పీజీ గ్యాస్ డీలర్స్ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కి ఎంపికైన టి జె పి యస్ కళాశాల ఎన్ యస్ యస్ వాలెంటర్



**గుంటూరు, ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల (స్వయం ప్రతిపత్తి )లో బి యస్ సి( కంప్యూటర్స్ )మొదటి సంవత్సరం చదువుతున్న ఆర్ రాంచరణ్ ఈ నెల 13 వ తేది నుండి 19 వ తేది వరకు (నిట్టే యూనివర్సిటీ, మంగుళూరు )జరిగేటువంటి నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి పేర్కొన్నారు.ఈ క్యాంప్ లో జాతీయ సేవా పథకం లక్ష్యాలు, భవిష్యత్తులో ప్రణాళికలు, లలిత కలలు, సామాజిక సేవా కార్యకలాపాలు, ప్రకృతి వైపరీత్యాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రెక్కింగ్, ప్రధమ చికిత్స,క్రీడలు వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇంటిగ్రేషన్ క్యాంప్ కు ఎంపికైన విద్యార్థిని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం మరియు గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ మరియు కళాశాల ఎన్ యస్ యస్ కార్యక్రమ నిర్వహణ అధికారి ఆర్ జయశైలజ లు అభినందనలు తెలియచేశారు.

# జనాభా గణన 2027 శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం



**గుడివాడ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** భారత దేశ జనాభా గణన 2027 కు సంబంధించి గుడివాడ పురపాలక సంఘం పరిధిలో ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు గురువారం గుడివాడలో ప్రారంభమయ్యాయి. గుడివాడ పురపాలక సంఘం పరిధిలో మొత్తం 36 మంది సూపర్వైజర్లు 216 గణన చేసేవారుని ఎంపిక చేయడమైనది. మొదటి దశలో ఇండ్ల గణన రెండవ దశలో జనాభా గణన జరుగుతుందని తెలియజేయడమైనది. 2027 జరగబో యే జనాభా లెక్కలే తదుపరి 10 సంవత్సరాలు ఈ గణాంకాలనే ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ విడుదలకు & వివిధ పథకాల రూపకల్ప నకు ఉపయోగిస్తారని కాబట్టి గణన చాలా జాగ్రత్తగా చేయమని సూచించడం జరిగింది. అందువల్ల సంబంధిత ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు సమయానికి హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ తెలిపారు.

# ఏబీఎన్ రాధాకృష్ణపై పోలీసులకు వైసీపీ నేతల ఫిర్యాదు



**గుడివాడ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణపై గుడివాడ వన్టౌన్ పోలీస్ స్టేషన్లో వైఎస్ఆర్సీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. తమ పార్టీకి చెందిన మహిళా నేతలను, కార్యకర్తలను కించపరిచేలా కథనాలను ప్రసారం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధాకృష్ణ తన పత్రిక మరియు ఛానల్ వేదికగా వైఎస్ఆర్సీపీ మహిళా నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది మహిళా లోకాన్ని అవమానించడమేనని ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు వార్తలు ప్రసారం చేస్తూ సమాజంలో విద్వేషాలు రెచ్చగొడుతున్న రాధాకృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, ఎంవీ నారాయణరెడ్డి, కాకొల్లు ప్రసాద్, ఆగస్త్య కృష్ణమోహన్, మలిరెడ్డి లింగారెడ్డి, చింత నాని, చుండూరు శేఖర్, జోషి, కందవల్లి రవి, హారిక, మూడేళ్ల ఉమా, రమీజా, బట్టిపటి శ్రీనివాసుల రెడ్డి, ప్రసాదు, బాలు, జెర్మియా తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ



**జి.కొండూరు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామములోని ఎస్సీ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ గురువారం శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ నిధులు రూ. 6 లక్షలతో మండల యాకోబు ఇంటి దగ్గర నుంచి చివరి వరకు సుమారు 110 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మించనున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల అరుణ, కేడీసీసీ మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు,మాజీ ఎంపిటిసి వేములకొండ సాంబయ్య ,బురదగుంట సునీత , మందా కాంతయ్య , బట్టపర్తి శేఖర్ బాబు, మండల యాకోబు, బళ్ళ పంగిడయ్య, గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం..



**గుడివాడ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని శుద్ధి చేసే విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హెచ్చరించారు. ప్రజావేదికలో పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రా వాటర్, ఫిల్టర్ చేసిన నీటి నమూనాలను ఎమ్మెల్యే వెనిగండ్లకు చూపించారు. పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల పంచాయతీ రాజ్ అధికారుల పనితీరు పట్ల ఆసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 70 శాతం గ్రామాల్లో రక్షిత మంచి నీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీరు కనీసం అవసరాలకు సైతం పనికి రాని విధంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారన్నారు. ఆర్ డబ్ల్యూఎస్ ద్వారా రక్షిత మంచినీటి పథకాలకు నిధులు ఇస్తున్నా, వాటిని సరిగ్గా వినియోగించుకోలేని దుస్థితి నెలకొందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మంచినీటి సరఫరా చేసే సమయంలో సచివాలయ ఇంజనీరింగ్ కార్యదర్శులు ఉండటం లేదని, ట్యాంకు ఆపరేటర్లు నీటిని శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఎంపీడీవోలు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని, సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, ఎంపీడీవోలు బి.వై విష్ణుప్రసాద్, నాగమల్లేశ్వరీ, ఇమ్రాన్, పబ్లిక్ హెల్త్ డి.ఈ సత్య పాండు రంగారావు, ఏఈ దిలీప్ కుమార్, మెగా ఇంజనీరింగ్ సురేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో బండారు పాత్ర కీలకం

-ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జి సింహాచలం





**గుడివాడ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** సాహితీవేత్తగా, రచయితగా, రంగస్థల నటుడిగా సామాజిక అభివృద్ధికి కృషి చేసిన బండారు రాధాకృష్ణ పాత్ర కీలకమని, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జి సింహాచలం అన్నారు. బుధవారం రాత్రి స్థానిక వెలమ సంక్షేమ సంఘం భవనంలో సీనియర్ పాత్రికేయులు రచించిన "సత్యాన్వేషణ " (ప్రశ్నించే పాత్రికేయం) పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పాత్రికేయులుగా బండారు అందించిన సేవలు కొనియాడారు. కృష్ణాజిల్లాలో బండారు రాధాకృష్ణ మూడు దశాబ్దాలు ప్రజలకు చాలా రకాల సేవలు అందించారు అన్నారు. గుడివాడ లోనే చాలా కుటుంబాలు బండారు చేసిన ఆర్థిక సామాజిక, ఉద్యోగాలు, పొందిన వారు ఉన్నారని కొనియాడారు. బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు అధ్యక్షతన పుస్తకావిష్కరణ కార్యక్రమము జరిగింది. బీసీ చైతన్య సంక్షేమ సంఘం గుడివాడ అధ్యక్షుడు అగస్తి ఆదివిష్ణు, బీసీ సంఘం ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి గులిపల్లి ప్రభాకర్ రావు శ్రీ ప్రభాకర నాట్యమండలి ప్రధాన కార్యదర్శి మట్టా రాజా వెంకట రాంప్రసాద్ (మట్టా రాజా)ల ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ జరిగింది. విశ్రాంత డైట్ ప్రిన్సిపల్ ఎం వి జి ఆంజనేయులు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి బండారు రాధాకృష్ణ చేసిన సేవలు మరువలేనివని అని కొనియాడారు. ప్రముఖ దంత వైద్యులు సాహితీ వేత్త బండారు శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు బండ రాధాకృష్ణ అన్ని రంగాల్లో నిష్ణాతులని కొనియాడారు. పట్టణ కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు నెరుసు చింతయ్య మాట్లాడుతూ బండారు రాధాకృష్ణ గుడివాడలోని ఎన్టీఆర్ మొదటి ప్రభుత్వంలో గుడివాడలో ఇన్చార్జి ఎమ్మెల్యేగా కొనసాగారని అన్నారు. నవ్వుల పొదరిల్లు సభాధ్యక్షులు ఎం ఎస్ వి సత్యనారాయణ బాబు మాట్లాడుతూ బండారు రాధాకృష్ణ విలువలతో జీవించారని చెప్పారు. ఏఎన్ఆర్ కాలేజీ విశ్రాంత చరిత్ర శాఖాధిపతి కోగంటి చెన్ను గాంధీ బాబు మాట్లాడుతూ బండారు రాధాకృష్ణ చరిత్ర నేటి తరం తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. పివీ సత్యనారాయణ , నరహరశెట్టి ప్రసాద్, వంగా శ్రీనివాస్ (వంశీ), ఆర్ వి ఎల్ నరసింహారావు, వంగి పురపు రాఘవాచార్యులు, కనుమూరి ఆంజనేయ ప్రసాద్, శ్రీరం శ్రీనివా సరావు, భవిరి శంకర్నాథ్, విన్నకోట సత్యనారాయణ (బుజ్జి) తానా రాధా, మూడేళ్ల ఉమా తదితరులు ప్రసంగించారు. అనతరం బండారు రాధాకృష్ణ దంపతులకు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో బండారు రాధాకృష్ణ కుటుంబ సభ్యులు, మిత్రులు, వివిధ స్వచ్ఛంద సంస్థల కళాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే ఆధారం తల్లికి పౌష్టికాహారమే ప్రధానం - సిడిపిఓ వెంకట్ లక్ష్మి



**రౌతులపూడి,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం ఏరియా ఆసుపత్రి నందు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి సిహెచ్ మెడికల్ ఆఫీసర్ సౌమ్య ఆధ్వర్యంలో గర్భవతులందరికీ ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె గర్భవతులందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గర్భవతి ఆరోగ్య పరీక్షలు సకాలంలో చేయించుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని, తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని ఆరు నెలల వరకు కేవలం తలపాలు 6 నెలలు నిండిన తర్వాత బిడ్డలు అందరికీ అన్నీ పోషకాహారం తీసుకోవాలి అని గర్భిణీ స్త్రీలకు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల నాయకుడు రాము అధ్యక్షతన జరిగే 9వ తేదీని ఈ యొక్క ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార అందించారు సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మి గర్భవతులు కు. ఆసుపత్రిలో అందించే అందిసేవలను గర్భవతులు అందరూ ఉపయోగించుకోవాలని మంచి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని అలాగే బిడ్డకు తల్లిపాలే ఆధారంగా భావించాలని తల్లిపాలు పుష్కలంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీ పౌష్టికాహారంతో పాటు యశ్వంత్ సమయాన్ని పాటించాలని తెలిపారు ముఖ్య వైద్యాధికారి ఉమా మహేశ్వర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఇతర వైద్య అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# సర్పంచ్ అడపా అంజిబాబు ను ఘనంగా సన్మానించిన డాక్టర్ దుట్టా



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** శేరినరసన్నపాలెం గ్రామాన్ని సేవా దృక్పథంతో ఆదర్శంగా తీర్చిదిద్దిన అడపా అంజిబాబు అభినందనీయుడని ప్రముఖ డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. తమ ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొన్న అజాత శత్రువు అడపా అంజిబాబును. ఎస్ ఎన్ పాలెం లో స్వగృహంలో బుధవారం రాత్రి డాక్టర్ దుట్టా రామచంద్రరావు ఆధ్వర్యంలో సర్పంచ్ అంజిబాబును,ఉప సర్పంచ్ పుసునూరు సాంబశివరావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుట్టా మాట్లాడుతూ సర్పంచ్ పదవి బాధ్యతతో కూడుకున్నదని అటువంటి పదవీకే వన్నెతెచ్చిన సేవామూర్తి అడపా అంజిబాబు అని ప్రశంశించారుచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం పి టి సి అడపా యుగంధరరావు, యువ నేత దుట్టా రవిశంకర్,తెలుగుదేశం నాయకుడు చిన్నాల లక్ష్మినారాయణ,అల్లంశెట్టి వెంకటేశ్వరరావు,అడపా యుగేశ్వరరావు,జనసేన నాయకులు అడపా దేవులబాబు, వంశీ,దుట్టా రాంబాబు,అన్నం సత్యన్నారాయణ,మత్తి రుక్మాశీగద తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను దీవించిన ఎమ్మెల్యే తాతయ్య



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మునేటి ఒడ్డున వున్న వసంత విహార్ గార్డెన్స్ నందు లింగగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మురుకుట్ల వెంకటేశ్వరరావు (బొజ్జయ్య)- సౌజన్య దంపతుల కుమారుని వివాహ నిశ్చితార్థం వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధీవించారు.

# గ్రామ సర్పంచులకు ముద్రగడ గిరి సన్మానం



**రౌతులపూడి,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువ నాయకుల వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో ఆయా గ్రామ సర్పంచులకు వైఎస్సార్ సీపీ ఇన్చార్జి ముద్రగడ గిరి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు ముద్రగడ గిరిబాబు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.గ్రామ పరిధిలో సర్పంచులు అందించిన సేవలను గుర్తించి,వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ గౌరవ సత్కారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహనీయుడు ఎన్టీఆర్

● అమరావతికి మద్దతు ఇవ్వని వైసీపీని భూస్థాపితం చేయండి

● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ● మైలవరంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ




**మైలవరం,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ సుస్థిర స్థానం సంపాదించుకున్న మహనీయుడని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు అన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం కన్నుల పండువగా నిర్వహించారు.ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చేత భారీ కేకును అభిమానులు కట్ చేయించారు.ముందుగా జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద నుంచి తారకరామ నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తో పాటు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనూరాధ, మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే వివిధ రాష్ట్రాలకు మార్గదర్శనమయ్యాయన్నారు. పేదలకు పింఛన్ పథకం ఎన్టీఆర్ ఆలోచనల్లో నుంచి ఉద్భవించినదేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆయన ఆశయాలు పుణికి పుచ్చుకుని తెలుగుదేశం పార్టీని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి రాజధాని ఆంధ్రుల కల అనీ, సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం కృషితో చట్టబద్ధత లభించిం దని తెలిపారు. అమరావతికి మద్దతు ఇవ్వని వైసీపీని భూస్థాపితం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు,(బాల), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ముప్పనేని రవిప్రసాద్ సేవలు అభినందనీయం

–టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు.



**ఘంటసాల: అవనిగడ్డ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** చారిత్రక గ్రామమైన ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, పాలకవర్గ సభ్యులు ప్రజలకు చేసిన సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం శ్రీకాకుళం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవంణలో మాజీ సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, పంచాయతీ పాలక వర్గ మాజీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావుమాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సర్పంచ్ గా ఎన్నికైన ముప్పనేని రవి ప్రసాద్ ఎన్ని ఒడిదుకులు వచ్చినా గ్రామాభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. పాలకవర్గ సభ్యులు సైతం తమ పరిధిలోని సమస్యలను పంచాయతీ దృష్టికి తీసుకురావటంతోపాటు ఆయా వార్డు అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి ముప్పనేని రవిప్రసాద్ అన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు మాట్లాడుతూ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దటంలోనూ, గ్రామపంచాయతీ అభివృద్ధికి మాజీ సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్ ఎనలేని సేవలు అందించారన్నారు. వివాదరహితుడిగా, ప్రజా సమస్యలను ఏజెండాగా చేసుకుని నిరంతర అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేంత వంకు పట్టువదలకుండా కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.శ్రీకాకుళం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సైతం ఎదురొడ్డి సర్పంచ్ గా గెలిచిన వ్యక్తి రవి ప్రసాద్ అన్నారు. ఐదేళ్లపాటు గ్రామాభివృద్ధికి అందించిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అత్తలూరి గోపిచంద్, ముమ్మనేని నాని, శ్రీకాకుళం డిసి వైస్ చైర్మన్ సుగ్గన రాంబాబు, ఆత్కూరి సీతారామరాజు, కొండవీటి కృష్ణమూర్తి, పాటిబండ్ల నరేష్, ఏఎంసీ డైరెక్టర్ కొమరగిరి నాగిని, సుగ్గన పవన్ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 8వ పోషన్ పక్వాడ



**అమలాపురం,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం ఈ మేరకు పోషన్ పక్వాడ గోడ పత్రికను స్థానిక కలెక్టరేట్ నందు ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల్లో సెల్ఫోన్, టివి వంటి స్క్రీన్ లను చూసే సమయాన్ని తగ్గించడం ఈ ఏడాది పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈనెల 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పోషన్ పక్వాడా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పా రు. దీనిలో ప్రధానంగా ఐదు అంశాలను ఉంచి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. తల్లి, మహిళ, శిశు పోషణ, మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో మేధాభివృద్ధి, ఆట ఆధారిత విద్య, పిల్లల్లో స్క్రీన్ టైం తగ్గించేందుకుగాను తల్లిదండ్రులు, సమాజం పాత్ర, అంగన్వా డీ కోసం సమాజ మద్దతు సమీకరణ, పిల్లలకు ప్రాసెస్డ్ ఫుడ్డు తగ్గించడం, హానికర అలవాట్లు ఫోను స్క్రీన్ తగ్గించడం నేచర్, ఆటలు అలవర్చడం, ఎక్కువ సాల్టు ఉన్న పదార్థాలు తినడం వలన పిల్లల్లో బరువు పెరిగి, జీర్ణ కోశ సమస్యలు ఏర్పడుతున్న కారణంగా తల్లులతోపాటు తండ్రులకు కూడా ఈ విష యాన్ని వివరించి వారిని భాగస్వాములు చేయడం, అవగాహన కార్యక్రమాల్లో కుటుంబాల్లో ఉన్న గ్రాండ్ పేరెంట్స్ ను భాగస్వాముల ను చేసి వారి ద్వారా పిల్ల లకు మంచి అలవాట్లు నేర్పడం ఈ పక్షోత్సవాల్లో షెడ్యూల్ గా ఉన్నట్టు చెప్పారు. మొదటిరోజు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పక్షోత్సవాలను ప్రారంభించినట్లు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కే. నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి టీ నాగేశ్వరరావు అదనపు డిఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి, డిఆర్డిఏ పిడి డి రాంబాబు,సిడిపిఓలు పాల్గొన్నారు.

# పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలి

● ఘనంగా ప్రారంభమైన 8వ పోషణ



**కాకినాడ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** పక్వాడ నుండి 23వ తేదీ వరకు నిర్వహించనున్న 8వ పోషణ పక్వాడ 2026 వారోత్సవాలు కాకినాడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు దుమ్ముల పేట పేట సెక్టారు పరిధిలో గల పర్లోపేట యు పి హెచ్ సి నందు ఘనంగా ప్రారంభించారు. దుమ్ముల పేట సెక్టార్ సూపర్వైజర్ కె. దయామణి అధ్యక్షతన జరిగిన ఈ పోషణ పక్వాడ వారోత్సవాలలో యుపిహెచ్సి వైద్యాధికారి,సిబ్బంది పాల్గొని గర్భిణీలకు బాలింతలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరంలోపు వయసులోనే మెదడు అభివృద్ధి శాతం జరుగుతుందని అందుకు అనుగుణంగా పిల్లల అలవాట్లను సరిచేయాలని అన్నారు. ప్యాకేజీడు ఆహారాలను, సెల్ఫోన్లను పిల్లలకు దూరంగా ఉంచాలన్నారు. సాధ్యమైనంత వరకు ఆరుబయట ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు యూపీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేకానికి యార్లగడ్డ వెంకట్రావుకు ఆహ్వానం



**గన్నవరం,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** తిరుపతి జిల్లా, ఏర్పేడు మండలం, గుడిమల్లంలోని శ్రీ ఆనందవల్లీ సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో జరగనున్న మహా కుంభాభిషేక మహోత్సవానికి సంబంధించి ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఏప్రిల్ 19 నుండి 23, 2026 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవంలో ప్రధాన ఘట్టమైన మహా కుంభాభిషేకం ఏప్రిల్ 23వ తేదీ గురువారం ఉదయం 7:30 నుండి 8:30 గంటల మధ్య వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు వంశీ కృష్ణ శర్మ, కార్యనిర్వహణాధికారి కోటి రామచంద్రారెడ్డి మరియు బోర్డు సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. భారతదేశంలోనే అత్యంత ప్రాచీన శివాలయాలలో ఒకటిగా పేరుగాంచిన ఈ ఆలయం ప్రస్తుతం కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉంది. ఆలయంలో నిర్వహించే ధార్మిక కార్యక్రమాలపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గతంలో శాసనసభలో ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పురావస్తు శాఖ నిబంధనల ప్రకారం మూలవిరాట్ శివలింగానికి రోజుకు ఒక్కసారే అభిషేకం నిర్వహిస్తుండగా, ఆగమ శాస్త్రం ప్రకారం రోజుకు రెండు పూటలా అభిషేకం జరిగేలా చర్యలు తీసుకోవాలని యార్లగడ్డ అసెంబ్లీ వేదికగా కోరారు. ఆలయ ప్రాముఖ్యతను గుర్తించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఆలయ ప్రధాన అర్చకులు మరియు బోర్డు సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ మహా క్రతువులో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

# డీలర్లు రైతులకు కాంప్లెక్స్ ఎరువుల వాడకం పై అవగాహన కల్పించాలి -ఏడిఏ ఎన్. మోహన్ రావు



**గుంటూరు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** ఎరువుల డీలర్లు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారమే రైతులకు ఎరువుల అందించాలని గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ( రెగ్యులర్ ) ఎన్. మోహన్ రావు అన్నారు . గురువారం మేడికొండూరు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో విత్తనములు , ఎరువులు మరియు పురుగుమందుల డీలర్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశం ఆయన పాల్గొని డీలర్లకు పలు అంశాల గురించి సూచనలు చేశారు, ముఖ్యంగా ఇన్పుట్ డీలర్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ అందరు, ఎరువుల లైసెన్స్ కలిగి ఉండి, లైసెన్సు ద్వారా మాత్రమే రైతులకి ఎరువుల అమ్మాలని చెప్పారు యూరియా మరియు డిఏపి ఎరువులను ఎమ్మార్పీ రేట్లు కి మించకుండా, రైతులుకు అందించాలని, ఎటువంటి బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చూడాలని తెలిపారు,లింక్ ప్రొడక్ట్స్ అంట గట్టకుండా ఇవ్వాలని తెలియ చేశారు,రైతు సోదరులు అందరికి కూడా అధిక యూరియా వాడకం వలన వచ్చే అనార్థాలను తెలియ చేయాలని చెప్పారు, యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని, ఒకేసారి యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వాడకుండా దఫా దఫా లుగా వేసుకోవాలని తెలియ చేశారు. అలాగే యూరియా, డిఏపి బదులుగా నానో యూరియా నానో డిఏపి, బయో ఫెర్టిలైజర్స్ వాడాలని చెప్పారు, ప్రతి డీలర్ కూడా రైతు సోదరులకు సక్రమంగా ఎరువులు అందించాలని, అలాగే వారి యొక్క పట్టాదారు పాస్ పుస్తకం నకలు తీసుకొని విస్తీర్ణం వారిగా పంటల వారీగా వారికి ఎరువులు అందించాలని చెప్పారు, ముఖ్యంగా డీలర్లు వారి యొక్క ఎరువులు ఫిజికల్ బ్యాలెన్స్ కి, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ కి, ఈ పోస్ మిషన్ కి టాలీ అవ్వాలని చెప్పారు. అలాగే సోర్స్ ఆఫ్ సప్లై , ఫారం 'హ' ద్వారానే మాత్రమే కొనుగోళ్లు చేసుకోవాలని చెప్పారు, అంతేకాకుండా రైతు సోదరులకు ఎరువులను ఎటువంటి లింకులు అంటగట్టకుండా, యమ్ ఆర్ పి రేటు కి మించ కుండా అందించాలని తెలియజేశారు.డీలర్లు అందరూ వారియొక్క లైసెన్సులు, స్టాక్ బోర్డులు కనబడేటట్లు చూసుకోవాలని చెప్పారు.ఎరువుల డీలర్లు అందరూ కూడా ప్రతినెల వారి యొక్క స్టాక్ రిపోర్టుల్ని మండల వ్యవసాయ అధికారికి, సహాయ సంచాలకుల కార్యాలయం మరియు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి అందజేయాలని చెప్పారు అలాగే ఎరువుల్ని అనధికారిక గోడౌన్స్ లో నిలవచేయకుండా లైసెన్సు ఉన్నటువంటి గోడౌన్ ల లోనే నిలువ చేయాలని చెప్పారు, ప్రతి ఒక్క డీలర్ కూడా వారి యొక్క రిజిస్టర్స్ ని మండల వ్యవసాయ అధికారి ద్వారా సర్టిఫైడ్ చేయుంచుకోవాలని తెలియజేశారు, వ్యవసాయ అధికారిని కె. లక్ష్మీ మాట్లాడుతూ రైతు సోదరులందరికి ఈ సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందజేయాలన్నారు, డీలర్లు అందరూ తప్పనిసరిగా రైతులకు బిల్లు ఇవ్వాలని, బిల్లు మీద రైతు సంతకం తీసుకోవాలని చెప్పారు, అలాగే విత్తనాలను కూడా సోర్స్ అఫ్ సప్లై ఉన్న కంపెనీల ద్వారానే అమ్మాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఇన్పుట్ డీలర్లు, డీలర్స్ ,సోసైటీ సీఈఓలు పాల్గొన్నారు

# గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత

–రూ. 1.21 కోట్ల పనులకు శ్రీకారం:ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. కరప మండలం అరట్లకట్ట గ్రామంలో రూ.1.21 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.28.15 లక్షతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించగా జల జీవన్ మిషన్ పథకం కింద రూ. 59 లక్షలతో 50 వేల గ్యాలన్ సామర్థ్యం గల భారీ వాటర్ ట్యాంకును ప్రారంభించారు. దీంతో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ఆయన తెలిపారు. అదేవిధంగా,సొసైటీ పరిధిలో రూ. 34 లక్షల అంచనాతో కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.ఈ కల్యాణ మండపం గ్రామ ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడనుందని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, రోడ్లు, తాగునీరు,సామాజిక వసతుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తుమ్మల రామస్వామి, చిక్కాల రామచంద్ర రావు, పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, పెంకే శ్రీనివాస్ బాబా , చప్పిడి వెంకటేశ్వర రావు, శిరంగు శ్రీనివాస్ ,నూరుకుర్తి వెంకటేశ్వర రావు, బత్తుల సతీష్, ముద్రగడ రమేష్ , బండారు మురళి, బోగిరెడ్డి కొండబాబు, వెంకన్న చౌదరి, వెలుగుబంట్ల సూరిబాబు, మెండుగోవింద్, ముత్యాల రావు, శంకర్ ,గంగాధర్ అంజనేయులు, ఉమ, బెంజిమన్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎస్ దేవదత్



**విస్సన్నపేట,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో స్వచ్ఛ రథాన్ని ఏపీ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత అందరికీ ఆరోగ్యం లక్ష్యంగా గృహాలలో ఉండే పనికిరాని అల్యూమినియం ప్లాస్టిక్ ఐరన్ తదితర సామాగ్రిని నేడు తాను ప్రారంభించిన స్వచ్ఛ రథం వాహనం వద్ద ఇచ్చి బరువు సరిపోయే మూల్యమునకు గృహ అవసరాలకు అవసరమైన వస్తువులను తీసుకోవచ్చని ఆయన చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఇంట ఈ అలవాటును అవలంబించేందుకు కూటమి ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మనమందరం కృషి చేయాలని ఆయన అన్నారు. గృహాలలో వేస్ట్ గా ఉన్న వస్తువులను వారికిచ్చి బరువుకు సరిపోను గృహ వినియోగ వస్తువులను మనం పొందటం వలన మన ఖర్చులకు వినియోగించవలసిన సొమ్మును కొంత పొదుపు చేసినట్లేనని ఆయన తెలియజేశారు. ఈ అలవాటును మనం అవలంబిస్తూ మన పక్కవారికి కూడా అవగాహన కల్పించాలన్నారు.

# ఎయిర్ పోర్టులో ఎంపీ బీద మస్తాన్ రావును కలిసిన బి.ఎస్.ఆర్.



**మండవల్లి,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావును జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు తెలుగుదేశం పార్టీ నాయకుడు బూరుబోయిన శ్రీనివాసరావు కలిసి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యాదవ్ సంఘం నాయకులు లాకా వెంగళరావు యాదవ్, తలారి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నాయకులు రాజ్యసభ సభ్యునితో పలువురు అంశాలపై చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# కురేళ్ళ ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి నాయకులు



**కైకలూరు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన న్యూస్ రైట్ ఎడిటర్ కురేళ్ళ కిషోర్ అన్నయ్య కురేళ్ళ ఆంజనేయులు గత మార్చి 31న మృతి చెందారు.ఈ సందర్భంగా గోపవరం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, గ్రామ టిడిపి నాయకులు రాజులపాటి బాల పాండు రంగారావు, పట్టపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ మూల్యాంకనం పూర్తి..



**పెడన,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** ఫిబ్రవరి ,మార్చి నెలలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్ల మూల్యాంకనం కృష్ణా జిల్లా ,నోబుల్ కళాశాల ,మచిలీపట్నం క్యాంపు నందు ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్ల మూల్యాంకన ప్రక్రియ మొత్తం బుధవారం తో పూర్తి అయినట్లు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ అధికారి కృష్ణా జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి యస్ సరళకుమారి తెలిపారు., మొత్తం మచిలీపట్నం క్యాంపు నందు 203757 పరీక్ష పేపర్లు బోర్డు వారి నిబంధనలు మేరకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా పూరిస్థాయిలో మూల్యాంకన ప్రక్రియ సజావుగా నిర్వహించినట్లు అందుకు తమ సహాయ సహకారాలు అందించిన ప్రిన్సిపాల్స్ కు అధ్యాపకులకు క్యాంపు అధికారి యస్ సరళకుమారి ధన్యవాదాలు తెలియజేసారు.

# మంచినీటి బావుల వెల...



**గుడ్లవల్లేరు,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :** వేసవి కాలం దష్ట్యా మండలంలోని శేరిదగ్గుమిల్లి గ్రామ పంచాయితి పరిధిలోని మంచినీటి బావులను వెల వేయించడం జరుగుతుంది. గ్రామస్తులకు వేసవిలో స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ ఆదేశాల మేరకు ఈ మంచినీటి బావుల వెల కార్యక్రమాన్ని చేపట్టామని ఆ గ్రామ కార్యదర్శి కె.జగదీష్ తెలిపారు.



ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని మైలవరంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, భారీ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని),ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధ, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.
–మైలవరం,ఏప్రిల్ 9 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188